24 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 57 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ బస్టాండ్ లో సంబరాలు

- ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై

# తొలగని ఉత్కంఠ

సోమవారం రాత్రి ధన్‌ఖడ్ రాష్ట్రపతిని కలిశారా

జాతీయ మీడియాలో ఆశ్చర్య కథనాలు

తదుపరి ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇసి దృష్టి



**ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమాలను వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఆయన రాజీనామా వెనక లోతైన కారణం ఉంటుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. అధికార బిజెపి మాత్రం ఎలాంటి వ్ఆయఖ్యలు చేయడం లేదు. అలాగే ధన్‌ఖడ్ కూడా తన రాజీనామాపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. మొత్తానికి ఈ సస్పెన్స్ ఇప్పట్లో తెరపడేలా లేదు. ఇదిలావుంటే అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ తన రాజీనామాకు ముందు ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం.**

**న్యూఢిల్లీ,జూలై23( వెలుతురు):** సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది.సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ– అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది.ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందర గోళానికి గురైనట్లు– పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి



న్యూఢిల్లీ వెలుతురు జూలై 23:

## 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలకు కృతనిశ్చయంతో ఉన్నాం...

- కుల సర్వేలో వివరాలు శాసనసభలో వెల్లడించాం..., ● ముస్లిం రిజర్వేషన్ల సాకుతో బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మోకాలడ్డు, ● దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ కుల గణన, ● ఓబీసీ రిజర్వేషన్లకు 2029 లోక్‌సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్, ● ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేసే విషయంపై ఆలోచిస్తున్నాం..., ● కుల గణనపై కాంగ్రెస్ ఎంపీలకు నేడు ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్, ● ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**ఢిల్లీ వెలుతురు జూలై 23:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు

## పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

- ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
- 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం


**హైదరాబాద్,జూలై23( వెలుతురు):** గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి



విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శు

## మహాలక్ష్మితో ఆర్టీసీకి లాభాల పంట

- ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
- 200 కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటి సిఎం వెల్లడి
- మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి





**హైదరాబాద్,జూలై23( వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ– సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు– చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు



## ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు ఖరారు

- ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జూలై 23:** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు

## నటుడు రానాకు ఇడి మరోమారు నోటీసులు

- ఆగస్ట్ 11న హాజు కావాలని ఆదేశం



## కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి...

- చట్టం, న్యాయం, ధర్మాన్ని మరిచి దారుణంగా ప్రవర్తిస్తుంది..
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు...



**హైదరాబాద్ వెలుతురు జూలై 23:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు పరాకాష్ఠకు చేరాయనిచట్టం, న్యాయం, ధర్మాన్ని మరిచి దారుణంగా ప్రవర్తిస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఘాట్ విమర్శలు చేశారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బుధవారం రోజున పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు పరాకాష్ఠకు చేరాయి. చట్టం, న్యాయం, ధర్మాన్ని మరిచి దారుణంగా ప్రవర్తిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో మేధావుల కొరత ఏర్పడిందా? లేక అతిమేధావులు ఎక్కువయ్యారా? రాజకీయ ప్రయోజనాల కోసమే తెలంగాణ ప్రజలను అయోమయానికి గురి చేస్తూ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఎడారిలో ఒయాసిస్సు..

# దుబాయ్ అభివృద్ధి



- అక్కడి అభివృద్ధిలో భారతీయ పాత్ర
- 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు
- పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్
- ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో అనుమతుల ప్రక్రియ
- ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై23( వెలుతురు):** సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు– చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు




పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం



- ఇవి మనకు ప్రీ ఫైనల్ ఎలక్షన్లు
- కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలి
- బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నేతలు
- కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్,జూలై23( వెలుతురు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల

(మొదటి పేజీ తరువాయి..)

## 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ బస్టాండ్ లో సంబరాలు

**హైదరాబాద్ వెలుతురు జూలై 23:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై .నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. మహాలక్ష్మితో మహిళా సాధికారత పై నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ బహుమతులు అందజేశారు

## పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు

భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం, నియామకాలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు- బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

## ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు ఖరారు

తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ / ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూథింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నటుడు రానాకు ఇడి మరోమారు నోటీసులు

**హైదరాబాద్,జూలై23( వెలుతురు):**
ఇడి రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 11వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. కాగా, రానాతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు కూడా ఇడి నోటీసులు ఇచ్చింది. ప్రకాశ్ రాజ్ జూలై 30న, విజయ్ ఆగస్టు 6న, లక్ష్మి ఆగస్టు 13న విచారణకు రావాలని స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌ల కేసులో విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలంటూ సినీ నటుడు రానా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను కోరిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. బుధవారం రానా ఈడీ ఎదుట హాజరుకావాల్సి ఉంది. ముందస్తు కార్యక్రమాలు, షూటింగ్‌ల వల్ల బుధవారం విచారణకు హాజరు కాలేనని, తనకు కొంత గడువు కావాలని రానా.. ఈడీని కోరారు. ఆయన చేసిన అభ్యర్థనపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు స్పందించారు. ఆగస్టు 11న కచ్చితంగా విచారణకు రావాలంటూ తెలిపారు. మరోవైపు సినీ నటు-లు ప్రకాశ్‌రాజ్ ఈ నెల 30న, విజయ్‌దేవరకొండ ఆగస్టు 6న, మంచులక్ష్మి ఆగస్టు 13 తేదీల్లో విచారణ నిమిత్తం తమ ఎదుట హాజరుకావాలంటూ ఈడీ అధికారులు ఇప్పటికే తమ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇంకా పలువురు సెలెబ్రిటీలు, యూట్యూబర్లకు నోటీ-సులు జారీ చేసి విచారించనున్నారు. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్‌ల కారణంగా అనేకమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయా యాప్‌లపై కేసులు నమోదయ్యాయి. వీటన్నింటినీ కలిపి విచారించే ఉద్దేశంతో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ప్రస్తుతం ఈ అంశంపై సిట్ విచారణ జరుపుతుండగా... మరోవైపు ఇదే కేసులో నిధుల మళ్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం గమనార్హం.

## ఐపిఎస్ సంజయ్‌కు బెయిల్ కేసు

**- 49 పేజీల హైకోర్టు తీర్పుపై సుప్రీం ఆశ్చర్యం**

**న్యూఢిల్లీ,జూలై23( వెలుతురు):**
ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారి సంజయ్ ముందస్తు బెయిల్‌కు 49 పేజీలతో రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ సమయంలోనే ఉన్నత న్యాయస్థానం మొత్తం కేసు విచారణ, 'మినీ ట్రయల్' జరిపినట్లు ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అగ్నిమాపకదళం డీజీగా సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ దాఖలైన కేసులో ఏపీ హైకోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. అవినీతి జరిగినట్లు- స్పష్టంగా కనిపిస్తున్నా వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందని ఏపీ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పు ఇవ్వడాన్ని చూసి ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. కేసుకు సంబంధించిన ఒప్పంద పత్రం, ఇన్వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై తొలగని ఉత్కంఠ

షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యాంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటు-న్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది..చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు- చేసినట్లు- సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఉప రాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామా చేయడంతో.. తదుపరి ఆ పదవిని చేపట్టబోయే వారు ఎవరనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు- తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం మరో 24 గంటల్లోపే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ నెల రోజుల్లో పూర్తవుతుందని పార్లమెంట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. ఖాళీగా ఉన్న ఉప రాష్ట్రపతి పదవిని సాధ్యమైనంత త్వరలో భర్తీ చేస్తామని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే.. రాజ్యాంగ నిబంధనల్లో నిర్దిష్ట కాలపరిమితి గురించి ప్రస్తావన లేదు. ఇక ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన తర్వాత ఆయనకు ఢిల్లీలోని లుటియన్స్‌లోని ప్రభుత్వ బంగ్లాను కేటాయిస్తారని సమాచారం. ఇక ప్రభుత్వ ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లోని సభ్యులు ఉప రాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు పార్లమెంటు-లో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ- ఉంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతోపాటు రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకూ ఓటుహక్కు ఉంటుంది. లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులు ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని బసీర్‌హాట్ సీటు ఖాళీగా ఉంది. రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి. నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయసభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనవారు మిగిలిన కాలానికి కాకుండా ఐదేళ్లపాటు పదవిలో ఉంటారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలకు కృతనిశ్చయంతో ఉన్నాం...

బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే (SEEEPC) జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు. సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేసిన రెండు బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని సీఎం గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ముస్లింలను సాకుగా చూపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం సవాల్ విసిరారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని... ఇక ముందు అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు.

తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే తెలంగాణలో ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నామని తెలిపారు. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని సీఎం పేర్కొన్నారు. సర్వే వివరాలను శాసనసభ ముందుంచామని... దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారని సీఎం చెప్పారు. తెలంగాణలో 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందమని ప్రకటించారని.. తెలంగాణలో ఇదో కొత్త పరిణామమని అన్నారు.

సర్వే వివరాలను స్వతంత్ర నిపుణుల సలహా కమిటీకి ఇచ్చామని, వారు దానిపై చర్చించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ నివేదికను మంత్రివర్గంలో చర్చించి శాసనసభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. సర్వే చేసినప్పటికీ వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదని... అది వ్యక్తిగత డేటా ప్రైవసీ యాక్ట్‌కు విరుద్ధమని సీఎం ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కుల గణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన చేపట్టమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టాక తమను అనుసరిస్తూ కుల గణనకు గెజిట్ విడుదల చేసిందన్నారు.. తెలంగాణ వేసిన రోడ్ మ్యాప్‌ను దేశవ్యాప్తంగా కుల గణన సేకరణకు కేంద్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని తెలంగాణలో ప్రకటించారని, ఆయన ప్రకటించినట్లుగానే తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపట్టామని తెలిపారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్ట్‌గా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు బిల్లుల రద్దు విషయంలోనూ తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రద్దు చేయించామని... కుల గణన విషయంలో తమ మార్గంలో నడిచేలా చేశామని సీఎం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలి**

ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారని, సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారని సీఎం అన్నారు. బీసీ నేతగా ఉన్న సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారని, బీజేపీ బీసీలకు అన్యాయం చేసిందని సీఎం విమర్శించారు.

దత్తాత్రేయ గవర్నర్ పదవీ కాలం కూడా ముగిసిపోయిందన్నారు. బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అయితే ఉప రాష్ట్రపతి ఎన్నికలో అంతిమ నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానిదేనని, తనను అవకాశం ఉంటే దత్తాత్రేయకు మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తానని సీఎం ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే విషయాన్ని తీవ్రంగానే పరిశీలిస్తున్నామని మరో ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి బదులిచ్చారు.

సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖలు) షబ్బీర్ అలీ, హర్కార వేణుగోపాల రావు (ప్రొటోకాల్, ప్రజా సంబంధాలు), ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మితో ఆర్టీసికి లాభాల పంట

6680 కోట్లు- ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ-సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు-ంబాలకు అదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ-వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు- మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ- సీఎం తెలిపారు.

## ఎడారిలో ఒయాసిస్సు.. దుబాయ్ అభివృద్ధి

నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు- భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇన్వెస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ - యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# ఢిల్లీ వెళ్లిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూలై 23:** ఈనెల 25 న ఉదయం 10:00 గంటలకు ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం సమావేశంలో పాల్గొననున్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు , ఎంపీలు, ఎమ్మెల్సీలు ,కార్పొరేషన్ చైర్మన్లు ,మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ,కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు , డిసిసి అధ్యక్షులు,పార్టీ బీసీ అనుబంధ సంఘాల నేతలు , యూత్ కాంగ్రెస్, NSUI, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, బీసీ మేధావులు , బీసీ సంఘాల ముఖ్య నేతలు, బీసీ కుల సంఘాలు నేతలు.. అణగారిన వర్గాల సామాజిక , విద్యా, ఆర్థిక అభ్యున్నతి కోసం అవశ్యకత ,బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమం పై దిశా నిర్దేశం చేయనున్న రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా ఓబీసీ వర్గాలకు ఏకం చేయడంలో అవగాహన కల్పించడంలో బీసీ నేతల పాత్ర పై సమావేశం ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ శాసన సభలో చట్టం చేసి గవర్నర్ ద్వారా రాష్ట్రపతి కి పంపిన పెండింగ్ బిల్లు & స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ కేబినెట్ ఆమోదం తరువాత గవర్నర్ కి పంపిన ఆర్డినెన్స్ తదుపరి యాక్షన్ ప్లాన్ పై రాహుల్ గాంధీ తో చర్చించనున్న తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు..



- కరీంనగర్, సిరిసిల్ల జిల్లా కలెక్టర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్
- భారీ వర్షాల నేపథ్యంలో పరిస్థితిపై న్యూఢిల్లీ నుండి ఆరా తీసిన కేంద్ర మంత్రి
- పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న కేంద్ర మంత్రి
- కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పరిధిలో ఎలాంటి నష్టం సంభవించలేదని వెల్లడించిన కలెక్టర్లు
- ముందస్తుగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కోరిన కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ వెలుతురు జూలై 23:

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

- మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం
- హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడి



**హైదరాబాద్,జూలై23( వెలుతురు):** హైదరాబాద్‌లో మరోసారి పోలీసులు భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. డ్రగ్ విక్రయిస్తున్న తొమ్మిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కొకైన్ సరఫరా చేస్తున్న ఆరుగురు, మెఫిడ్రీన్ సరఫరా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ సిపి సివి ఆనంద్ మీడియాతో మాట్లాడారు... ప్రేమ్ ఉపాధ్యాయ్ అనే వినియోగదారుడిని పట్టుకోవడంతోనే డ్రగ్ ముఠాగుట్టు రట్టు అయిందని, నిందితుల నుంచి మొత్తం రూ.69 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్స్ కేసులో రవి వర్మ, సచిన్ అనే ఇద్దరు కీలక వ్యక్తులను పట్టుకున్నామని, ఈ ఇద్దరి నుంచి కీలకమైన సమాచారం సేకరించామన్నారు. రవివర్మకు ముంబయికి చెందిన ముఠాతో సంబంధాలు ఉన్నాయని, ముంబయిలో వాహిద్ అనే వ్యక్తికి విదేశాల నుంచి కొకైన్ వస్తుందని, ముంబయిలోని వాహిత్ నుంచి నిందితులు హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకవస్తున్నారని ఆనంద్ పేర్కొన్నారు. నిందితుల నుంచి 286 గ్రాముల కొకైన్, 11 గ్రాముల ఎక్స్టసీ, తుపాకీ, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.కాటేదాన్‌లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన పవన్ భాటీ–ని కూడా అరెస్ట్ చేశాం. హేమ్‌సింగ్ అనే మరో వ్యక్తితో కలిసి పవన్ భాటీ– డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితులు ముందు జాగ్రత్తగా రివాల్వర్, బుల్లెట్లు– కూడా కొనుగోలు చేశారని సీపీ వివరించారు.

# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

- వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం
- మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,జూలై23( వెలుతురు):** భారత్ –పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు– పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు– కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# జాతీయ స్థాయి అంశంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం



- అత్యంత సీరియస్ గా తీసుకున్న బీజేపీ అధిష్టానం
- సీబీఐ విచారణకు పట్టుపడుతున్న బీజేపీ
- పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా నేటి బండి సంజయ్ విచారణ వాయిదా
- ఈనెల 28న హాజరవుతున్నట్లు సిట్ కు లేఖ రాసిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- అదేరోజు సంజయ్ తోపాటు సిట్ విచారణకు హాజరుకానున్న సంజయ్ వ్యక్తిగత సిబ్బంది
- కేంద్ర నిఘావర్గాల ద్వారా కీలక సమాచారం, ఆధారాలు సేకరించిన బండి సంజయ్
- సిట్ ఎదుట కేంద్ర మంత్రి పలు ఆధారాలను సమర్పించే అవకాశం
- జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేయడంపట్ల బీజేపీ సీరియస్
- భార్యభర్తల బెడ్రూం మాటలను ట్యాప్ చేయడాన్ని సీరియస్ గా పరిగణిస్తున్న బీజేపీ అధిష్టానం
- ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో కేసు వేసిన బీజేపీ లీగల్ సెల్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై ఆధారాలు సేకరిస్తున్న ఐబీవర్గాలు
- ఇప్పటికే పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని సిట్ ఎదుట అంగీకరించిన రాధాకిషన్ రావు
- డీజీపీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు వెల్లడించిన ప్రభాకర్ రావు
- కేసీఆర్, కేటీఆర్ ల చుట్టు బిగిస్తున్న ఉచ్చు
- ఈనెల 28న బండి సంజయ్ సిట్ ఎదుట ఏం చెప్పబోతున్నారనే అంశంపై కొనసాగుతున్న చర్చ

న్యూఢిల్లీ వెలుతురు జూలై 23:

# కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు పరాకాష్టకు చేరాయి...

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించింది. మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారిని కామారెడ్డికి తీసుకొచ్చి, కాంగ్రెస్‌ను గెలిపిస్తే స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. సిద్ధరామయ్య గారికి చట్టాలు, న్యాయస్థానాల తీర్పుల గురించి తెలియదా? మేనిఫెస్టోను ప్రకటించిన వారు, కామారెడ్డి డిక్లరేషన్ చేసినవారు చట్టాల గురించి, కోర్టుల తీర్పుల గురించి మరిచిపోయారా? తెలంగాణ కన్నా ముందే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అక్కడ కూడా కులగణన చేస్తామని చెప్పి, తప్పులతడకగా చేసి చివరకు వెనక్కు తీసుకొంది. కాంగ్రెస్ హైకమాండ్ రెండోసారి కులగణనను పూర్తిగా చేయమని చెబితే సిద్ధరామయ్య ప్రభుత్వం చేతులెత్తేసింది. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు గారు న్యాయ కోవిదుడు. అదుకే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంలో చట్టపరంగా, న్యాయపరంగా ఎటువంటి అడ్డంకులు ఉన్నాయో స్పష్టంగా వివరించారు. 9వ షెడ్యూల్ అంటే ఏంటో, రాజ్యాంగం మతపరమైన రిజర్వేషన్లను ఎందుకు అనుమతించదో స్పష్టంగా చెప్పారు. చట్టపరమైన, న్యాయపరమైన అడ్డంకులను అధిగమించేందుకు న్యాయసలహాలు తీసుకున్నారా లేదా అనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వివరణ ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి రాజకీయం చేయడం బాధాకరం. అసెంబ్లీలో తీర్మానం లేకుండా, పంచాయతీరాజ్ చట్టంలో సవరణ చేయకుండా ఆర్డినెన్స్ తీసుకొచ్చామంటూ కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటోంది. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చట్టపరమైన, న్యాయపరమైన అడ్డంకులను పరిష్కరించాలి. అసలు బీసీలపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇప్పటి దాకా ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా నియమించలేదు. యూపీఏ పాలనలో 27 శాతం మంత్రిపదవులు బీసీలకు ఇచ్చిన సందర్భం లేదు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ప్రధానమంత్రి చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలకు రెండు అసెంబ్లీ సీట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. అలాంటివారు ఏ మొహంతో ప్రజలముందుకు వెళ్తారు? బీసీ రిజర్వేషన్ల అమలుపై చట్టసవరణ చేయడం, న్యాయబద్ధత కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. బిజెపి ఎట్టి పరిస్థితుల్లోనూ మతపరమైన రిజర్వేషన్లను అంగీకరించదు. తెలంగాణను, బీసీలను మోసం చేసే రాజకీయ ప్రయోగశాలగా కాంగ్రెస్ వాడుకోవాలని చూస్తోంది. ఈ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలనే కుట్రలో భాగంగా కుట్రపూరిత విధానంతో ముందుకెళ్తోంది. 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం కలిపి, గంపగుత్తగా బీసీలను మోసం చేయాలన్న యత్నం చేస్తున్నారు. ఆర్డినెన్స్‌లో వాస్తవానికి బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు తీసుకురావాలని చూస్తోంది. తెలంగాణలో బీసీలు దీనిపై స్పష్టంగా స్పందించాలి. రాజశేఖర్ రెడ్డి హయాంలో కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు చెందాల్సిన 32 సీట్లను ముస్లింలకు కేటాయించడం జరిగింది. ఇది పూర్తిగా అన్యాయం. ఈ విధంగా దేశవ్యాప్తంగా బీసీలను మోసం చేయాలనుకుంటోంది కాంగ్రెస్ పార్టీ.

ముస్లింలకు బీసీ ముసుగులో రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధం. కాంగ్రెస్ పార్టీని అందుకే ఖాన్–గ్రెస్ అని ప్రజలు పిలుస్తున్నారు. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగినట్టు ఆర్డినెన్స్ తీసుకొచ్చి బీసీలను మోసం చేయాలని చూస్తోంది. కాంగ్రెస్ పార్టీ డ్రామాలను ప్రజల ముందు బహిర్గతం చేస్తాం. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు చాటుమాటుగా ఎందుకు పంపించింది? ఆర్డినెన్స్ వివరాలను ప్రజల ముందు ఎందుకు ఉంచలేదు? కులగణన సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు ఉంచలేదు? బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు మా పార్టీ ఎమ్మెల్యేలు స్పష్టంగా తమ అభిప్రాయాన్ని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని. గతంలో సుప్రీంకోర్టు తీర్పులను సైతం గుర్తు చేశారు. బీసీల పేరుతో ముస్లిం మైనారిటీలను కలిపితే నిజమైన బీసీలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు.

ఈ అంశంపై న్యాయ నిపుణులతో చర్చించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇవన్నీ చెప్పిన తర్వాతే 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బిజెపి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా నిలబడేలా ఆర్డినెన్స్ తీసుకురావాలి. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించినప్పుడు చట్టం చేస్తామని, కేంద్రానికి పంపిస్తామని ప్రజలకు చెప్పలేదు కదా.. అలాంటప్పుడు ఇప్పుడు కేంద్రంపై నెపం ఎందుకు నెడుతున్నారు..? కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలి. బీఆర్ఎస్ హయాంలో కోర్టు తీర్పుల విరుద్ధంగా బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారు. అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వెళ్తోంది. ఈసారి ఎన్నికల ముందు మభ్యపెట్టే ఆర్డినెన్స్‌లు కాకుండా రాజ్యాంగపరంగా బలమైన చట్టం తీసుకురావాలి. బిజెపి మొదటి నుంచీ దళిత, బహుజన, బీసీలకు మరియు మధ్యతరగతి ప్రజలకు అందరిని కలుపుకుపోయేలా పనిచేస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో 27 శాతం బీసీలకు, 15 శాతం ఎస్సీలకు, 10 శాతం ఎస్టీలకు మంత్రిపదవులు కల్పించింది. బిజెపి యొక్క చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ హామీని ప్రజలు నమ్మి ఓటేసి గెలిపించాలి. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఇచ్చిన హామీని అమలు చేయాల్సిందే.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు– అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలువండి. మిమ్మల్ని ఏ అధికారి వేధించడు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలి. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు–వేసే లాగా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుంది. సమైక్య పాలనలో తెర్లు అయిన తెలంగాణను బాగు చేయాలన్న లక్ష్యంతో పదేండ్లు అధికారంలో ఉండి దీక్షగా పనిచేశాం. కేసీఆర్ నాయకత్వంలో ఓ తపస్సులాగా తెలంగాణలోని సబ్బండ వర్ణాల సంక్షేమం కోసం పాటు–పడ్డాం. ఆనాడు ప్రజల కోసం పనిచేస్తూ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడం వాస్తవం. రేపు అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృతం చేయం. అటు– ప్రభుత్వాన్ని, ఇటు– పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్లలో పెట్టు–కుని చూసుకుంటాం' అన్నారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు–చేసి సరిగా చెప్పుకోలేపోయాం. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజీ వస్తుందని కలలో కూడా ఎవరూ అనుకోలేదు. కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారు. పెన్షన్లు 2000 అవుతాయని, రైతుబంధు ఠంచన్‌గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసిఆర్ కిట్ ఇస్తామని ఎవరూ ఊహించలేదు. కానీ అవన్నీ చేసి చూపించాం. అయితే వాటిని సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయాం. ఆడబిడ్డలకు 300 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు– కాంగ్రెస్ సంబురాలు చేసుకుంటుంది. కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు 3000 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు ఇచ్చారు. కానీ ఏనాడూ దాన్నొక గొప్ప పనిలాగా చెప్పుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు 6.5 లక్షల రేషన్ కార్డులను అర్హులకు ఇచ్చాం. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 90 వేల కార్డులు ఇచ్చాం. అయితే ఈ పనులు అన్నింటిని ఏవో ఘనకార్యాలుగా మేము ఎన్నడూ భావించలేదు. ప్రజలకు రొటీ–న్‌గా చేసేవే అనుకున్నాం.

అయితే మీసేవ సెంటర్‌లో ఇచ్చే రేషన్ కార్డులకు కూడా ప్రస్తుత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభలు పెట్టి చెప్పుకుంటున్నాడు అని కేటీ–ఆర్ విమర్శించారు.ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. పెన్షన్ తీసుకునే పెద్దమనుషులకు రేవంత్ రెడ్డి 40 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు 2,500 రూపాయలు ఇస్తా అన్నాడు. కానీ ఏమి చేయలేదు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి 50 వేల రూపాయలు బాకీ ఉన్నాడు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ– కార్డులు ఇచ్చి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారు. 11 సార్లు రైతుబంధు వేసి ఏనాడు కేసీఆర్ రాజకీయం చేయలేదు. అన్నదాతలకు న్యాయం చేశామనే అనుకున్నారు. నాట్లు– వేసేటప్పుడు ఇవ్వకుండా ఓట్లు–వేసే –టైముకు రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన 20 నెలలో ఒకసారి మాత్రమే రైతుబంధువేసి దానికి సంబరాలు చేసుకోవాలని చెప్తున్నాడు' అని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి పత్తా లేకుండా పోయాడు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు– రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. ఆయనకు పాలన చేతగాక సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్‌ను నిందిస్తున్నాడని మండిపడ్డారు.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

- మూడోరోజూ ఉభయసభలు వాయిదా




**న్యూఢిల్లీ,జూలై23( వెలుతురు):** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ–సులను డిప్యూటీ– చైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు–దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట చైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు– చైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

# సంపాదకీయం..

# నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖర్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్శలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది.

తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు.

సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

## స్వాతంత్ర్య పోరాటంలో కొత్త పుంతలు

**- ప్రజలను సమీకరించడంలో తిలక్ విజయం**



**ముంబై,జూలై23( వెలుతురు):**

స్వాతంత్ర పోరాటాన్ని కొత్త పుంతలు తొక్కించిన స్ఫూర్తి ప్రదాత లోకమాన్య బాగంగాధర్ తిలక్.. ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకుని రావడంలో ఆయన కృతకృత్యులయ్యారు. 1856, జులై 23 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో జన్మించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన వినాయక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి స్వాతంత్ర్యోద్యమ కాంక్షను రగిలించారు. ప్రజలను వినాయక ఉత్సవాల పేరుతో సమీకరించారు. వారిలో విప్లవ చైతన్యాన్ని రగిలించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ఇవాళ వినాయక చవితి ఉత్సవాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ప్రజల్లో ఐక్యతకు ఇవి ఎంతగానో దోమదపడ్డాయి. గాంధీజీ దృష్టిలో ఆయన 'ఆధునిక భారత నిర్మాత! నెహ్రూకాయన – 'భారత విప్లవ పిత!' అహింసతో మహాత్ముడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడిస్తే... 'ఆలోచన'తో భారతీయులను తట్టిలేపి, తెల్లవారి గుండెల్లో కల్లోలం సృష్టించి... భారతావని నుదిటిన స్వరాజ్య 'హక్కు' తిలకం దిద్దిన బుద్ధిజీవి... బాల గంగాధర్ తిలక్! మనం ఈరోజు వింటున్న ఆత్మనిర్భర్, మేకిన్ ఇండియాను వందేళ్ల కిందటే ఆకాంక్షించిన ఆ దార్శనికుడిగా తిలక్ పేరు గడించారు. ఆయనో తత్వవేత్త, గణితవేత్త, జర్నలిస్టు, రచయిత.. ఉద్యమ కారుడు. తిలక్ దృష్టిలో స్వరాజ్యమంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యం ఒక్కటే కాదు. సాంస్కృతిక, ఆర్థిక స్వాతంత్ర్యం కూడా! సంస్కృతి, విద్య, మీడియా... మూడింటినీ మార్గాలుగా చేసుకొని ప్రజల్ని చైతన్య వంతులను చేయటానికి, భారత జాతీయ అస్థిత్వాన్ని పాదుకొల్ప టానికి కృషి చేశారు తిలక్. ఆత్మనిర్భర్ భారత్... నైపుణ్య భారత్, మేకిన్ ఇండియా...అంటూ ఇప్పుడు మనం ప్రతిరోజూ వినే ఈ పదాల్ని వందేళ్ళ కిందటే మంత్రించారు తిలక్! తన స్వదేశీ అర్థం కేవలం విదేశీ వస్తువులను బాయ్‌కాట్ చేయటమే కాదు... దేశీయంగా మనవాళ్ళు పారిశ్రామికవేత్తలుగా మారాలని, భారత్‌లో తయారీ రంగం విస్తరించాలని కోరుకునే వారు. ఆయనిచ్చిన ఈ స్ఫూర్తితోనే ఈశ్వర్‌దాస్ వర్ష్ణే పుణె దగ్గర గ్లాస్‌వర్క్స్ ఫ్యాక్టరీ ఆరంభించారు. ముంబైలో జంషెడ్‌జీ టాటాతో కలసి తిలక్ బొంబాయి స్వదేశీ సహకార స్టోర్స్ కంపెనీ మొదలెట్టారు. భారత్‌లో తయారయ్యే వస్తువులను ప్రోత్సహించటం ఈ కంపెనీ ప్రధాన కర్తవ్యం.ట్యుటికోరిన్‌లో చిదంబరం పిళ్ళై షిప్పింగ్ కంపెనీ తెరిచారు. బ్రిటిష్ ఇండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీకి అది తీవ్రమైన పోటీనిచ్చింది. చివరకు... మాండలే జైలులో ఉన్నప్పుడు రాసిన గీతారహస్య పుస్తకం అచ్చువేసేందుకు భారత్‌లో తయారైన కాగితాన్నే వాడాలని పట్టుబట్టారు.

## దైవ సంపత్తి - ఆసుర సంపత్తి

**(భగవద్గీత తాత్త్విక విశ్లేషణాత్మక వ్యాసం)**



**పూర్ణిమ పసుమర్తి**

ప్రపంచంలో మనిషి చేత జరిగే ప్రతి చర్య వెనుక ఒక గుణము పని చేస్తుంది. ఆ గుణం దైవ స్వభావమా? లేక ఆసుర స్వభావమా? అనే ప్రశ్న మన జీవిత ధోరణిని నిర్ణయిస్తుంది. ఒకరిని దయ, క్షమ, శాంతి అలంకరిస్తే, మరొకరిని ద్వేషం, అహంకారం, లోభం పట్టిపీడిస్తాయి. ఈ రెండు ధోరణులకూ భిన్నమైన మూలచింతనలున్నాయి. ఇవి మనస్సులో సంభవించే రెండు సంపదలు – దైవ సంపత్తి, ఆసుర సంపత్తి. ఈ రెండు భావనలను భగవద్గీత అధ్యాయం 16 లో శ్రీకృష్ణుడు పరిపూర్ణంగా వివరిస్తాడు.

### దైవ సంపత్తి అంటే ఏమిటి?

**"అభయం సత్వసంశుద్ధిః జ్ఞానయోగవ్యవస్థితిః..."**
**(భగవద్గీత 16.1 నుండి)**

దైవ సంపత్తి అనగా, మనిషిని ధర్మ మార్గంలో నడిపించే సద్గుణాల సమాహారం. ఇవి వ్యక్తిని మోక్షమార్గంలో పురోగమింపజేస్తాయి. ఈ సంపత్తుల వల్ల మనస్సు శాంతించి, ఆత్మ జ్ఞానానికి సమీపిస్తుంది.

### దైవ సంపత్తి లక్షణాలు:

1. అభయం – భయం లేని ధైర్యం, సత్యనిష్ఠ
2. సత్వశుద్ధి – స్వచ్ఛత, నిష్కల్మషత
3. జ్ఞానయోగ నిష్ఠ – జ్ఞానాన్ని సారం చేసిన జీవితం
4. దానం – స్వార్థరహితంగా పంచుకోవడం
5. దమః – ఇంద్రియ నిగ్రహం
6. అహింసా – హింసా భావానికి విరుద్ధత
7. క్షాంతి – సహనశీలత
8. అర్జవం – నమ్మకద్రోహం లేకపోవడం
9. అపైశునం – ఇతరులను వెక్కిరించకపోవడం
10. దయా భూతేషు – సమస్త జీవుల పట్ల దయ

దైవ సంపత్తులు ఉన్నవారు – సత్యవంతులు, సమతాశీలులు, వినయులు, నిజమైన భక్తులు. వారు స్వార్థానికి లోనుకాక, సమాజమంతా దేవుని రూపంగా చూస్తారు.

### ఆసుర సంపత్తి అంటే ఏమిటి?

**"దంభో దర్పో అభిమానశ్చ క్రోధః పారుష్యమేవ చ**
**అజ్ఞానం చాభిజాతస్య పార్థ సంపదమాసురీమ్"**
**(భ.గీ. 16.4)**

ఆసుర సంపత్తి అనగా – మనిషిని అహంకారంలోకి, అశాంతిలోకి నడిపించే దుష్గుణాల సమాహారం. ఇది బంధనానికి కారణం. వ్యక్తిని పాపమార్గంలోకి నడిపిస్తుంది. ఆసుర గుణాలు ఉన్నవారికి మోక్షం మార్గం కనిపించదు.

### ఆసుర సంపత్తి లక్షణాలు:

1. దంభం – నకిలీ ధర్మప్రదర్శన
2. దర్పం – గర్వం
3. అభిమానం – 'నేనే గొప్పవాడిని' అనే మానసిక స్థితి
4. క్రోధం – కోపం, క్షమలేమి
5. పారుష్యం – కఠినమైన మాటలు, వ్యవహారంలో కఠోరత
6. అజ్ఞానం – ఆత్మతత్త్వంపై అవగాహన లేకపోవడం
7. లోభం – తిరుగులేని సంపాదన వాంఛ
8. విరోధ భావన – ఇతరుల ఎదుగుదలపై అసూయ
9. అధర్మం – నీతినిబంధనలు లేని జీవితం

ఆసుర సంపత్తులు గలవారు ు అధర్మంలో ఆనందించే వారూ, ఇతరుల హాని కోసం ప్రయత్నించే వారూ, తమ స్వార్థాన్ని దేవుడిగా చేసుకున్నవారూ.

### భగవద్గీత విశ్లేషణ:

### శ్రీకృష్ణుడు చెప్పినట్టు:

"దైవీ సంపత్ విమోక్షాయ నిభంధాయాసురీ మతా"

దైవ సంపత్తి మోక్షానికి దారి తీస్తుందిబీ ఆసుర సంపత్తి బంధనానికి.

ఇక్కడ "బంధనం" అంటే కేవలం జన్మ మరణాల చక్రమే కాదుబీ అది లోపల కలిగే అసంతృప్తి, భయాలు, అస్థిరత, శత్రుత్వ భావన కూడా. దీనికి విరుద్ధంగా దైవ సంపత్తి ఉన్నవాడికి జీవితం మానసిక శాంతితో, ఆత్మ జ్ఞానంతో నిండి ఉంటుంది.

ఒకే వ్యక్తిలోను ఈ రెండు సంపత్తులు ఉంటాయి – అది మన సహజ స్థితి. అందుకే ధ్యానం, స్వాధ్యాయం, సద్గురు శరణం, సత్సంగం ద్వారా మనలో దైవ సంపత్తిని పెంపొందించాలి. ఆసుర సంపత్తిని మరుగున పెట్టాలి. ఇది అర్గుణితంగా ఉండే అసురుడు/దేవుడు కాకుండా, మనలో జరిగే సత్పాప యుద్ధం. నేటి సామాజిక పరిస్థితుల్లో ఆశ, అహం, అసహనం పెరిగిపోతున్నాయి. మీడియా, రాజకీయం, మార్కెట్ ప్రకటనలు అన్నీ ఆసుర సంపత్తిని పెంచే విధంగా ప్రభావం చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దైవ సంపత్తి కలిగినవారే సమాజానికి మార్గదర్శకులు కావాలి ఉదాహరణకు

రామకృష్ణ పరమహంస లోని వినయం
వివేకానంద లోని దైవ జ్ఞాన పోరాటం
అన్ని దైవ సంపత్తుల వికాసమే.

మనిషి శరీరంతో కాదు – గుణాల మీద ఆధారపడే జంతువు. మనల్ని మానవులుగా నిలబెట్టేది దైవ సంపత్తిబీ మృగాలుగా మార్చేది ఆసుర సంపత్తి. రెండింటి మధ్యనున్న ఈ రహస్యాన్ని గుర్తించి, మనస్సు పథాన్ని సరిచేసుకోవడమే ఆధ్యాత్మిక జీవితం.

మన భవిష్యత్తు నడిచే దారి మన ఎంపికలపై ఆధారపడి ఉంటుంది మోక్షానికా? బంధానికా?

**"సద్గుణమే సంపత్తి - సత్యమే శక్తి దైవత్వమే మనిషి రూపం"**

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం

**- వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు**

**- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**

**- కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్,జూలై23( వెలుతురు):**

రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు– చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





మూడు రోజుల పాటు– భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తం అయ్యారు. నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఏస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ– ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశర చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ–కంపెనీలను కోరారు పోలీసులు. మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పో–టె–త్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో ఉదయం నుంచి ముసురు వానతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కూకట్‌పల్లిలో ముస్లిం గ్రేవ్ యార్డ్ వద్ద రోడ్డు కొట్టుకుపోయి మ్యాన్‌హోల్ బయటకు తేలింది. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వై జంక్షన్ నుంచి కూకట్‌పల్లిలోని భాజపా కార్యాలయం వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఓ అంబులెన్సు ట్రాఫిక్‌లో చిక్కుకుంది. భరత్‌నగర్ వంతెన పైనా ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## తెలంగాణ వేగుచుక్క దాశరథి రామకృష్ణ చంద్రమౌళి



హైదరాబాద్ వెలుతురు జూలై 23:
తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహా కవి దాశరథి కృష్ణమా చార్య శత జయంతి సందర్భంగా- వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్ బాలా చారి మాట్లాడుతూ ఈ సంవత్సరంలో దాశరథి గారి గురించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఆయన పేరుమీద ప్రత్యేక సంచిక తీసుకొచ్చామని ఈ ఏడు రోజులు వారి సప్తాహం నిర్వహిస్తామని బుధవారం రోజున ఉప్పల్ డిగ్రీ కళాశాలలో వారి శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి వారు అన్నారు ప్రముఖ కవి, విశ్లేషకులు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ ఆనాటి కవులు ప్రజల పక్షాన నిలబడి ప్రజలను చైతన్యవంతం చేసిన కవులు అందులో దాశరథి మొదటి వరసలో ఉంటాడని ఆయన అన్నారు మా నిజాం రాజు జన్మజన్మల బూజు ముసలి నక్కకు రాజరికం దక్కునే , తెలంగాణలో అగ్నిధార కురిపించారు అని ఆయన సేవలు కొనియాడారు నిజాంబాద్ జైల్లో వట్టికోట అలవర స్వామి దాశరథి గారు బొగ్గుతో నా తెలంగాణ కోటి రతనాల వీణ ముసలి నక్కకు రాజ్యం దక్కిందని వాక్యాలు రాయడం జరిగింది తెలుగు భాషా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాll పి. బడే సాబ్ మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన ఎర్రజెండా పట్టుకుని నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాటం చేసి జైలు జీవితం అనుభవించిన మహోన్నతుడు మన దాశరథి నేటి యువత ఆయనను స్ఫూర్తి తీసుకొని ఎలా ఉండాలో ఎలా మెదగాలో ఎలా రాయాలో అనే అందరూ ఆచరించాలని ఆయన అన్నారు ఒక ఉద్యమ కవిగా ఆనాటి యువతకు ఎంతో స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లారని ఆయన రచనలు అన్నీ గొప్పవే ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆస్థాన కవిగా కూడా పనిచేసిన వ్యక్తి దాశరథి, సమ్మెట విజయ లక్ష్మి పాల్గొని దాశరథి నివాళులు అర్పించారు.

## పురుష సంతానోత్పత్తి డాక్టర్ జ్యోతి




హైదరాబాద్ వెలుతురు జూలై 23:
పెరుగుతున్న పురుష సంధ్యత్వ స్పార్క్ యాక్షన్ ఫెర్టీ9 A1ఆధారిత పురుష సంతానోత్పత్తి పరీక్షను ముందంజలోకి తెస్తుందని ఆ సంస్థ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి తెలిపారు. హైద్రాబాద్ బుధవారం రోజున బషీర్బాగ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫెర్టి9 సంస్థ డైరెక్టర్, సీఈఓ వినీష్ గంధీయా, డాక్టర్ జ్యోతి, సిబ్బందితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్, తెలంలో తొలి AI వీర్యసేనలైజర్ను ప్రవేశపెట్టిన సంస్థగా గుర్తింపు పొందిందని అన్నారు.పురుష సంధ్యత్వం పెరుగుతున్నప్పటికీ తక్కువగా గుర్తించబడిన సమస్యగానే వుంది, ప్రారంభ దశలోనే సరైన రోగ నిర్ధారణ, ప్రతి జంట సంతానోత్పత్తి ప్రయాణాన్ని మారుస్తుందని అన్నారు. గ్లోబల్ స్టాండర్డ్ టెక్నాలజీకి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో పెర్టీ9 ఇప్పుడు ఖచ్చితమైన పెర్టిలిటీ కీరు కొత్త ప్రమాణాలను స్థాపిస్తోందని అన్నారు.పురుషుల ఫెర్టిలిటీ టెస్టింగ్ను సాధారణ ఆరోగ్య పరీక్షల మాదిరిగానే వేగవంతంగా, సమర్థవంతంగా, సంకోచం లేనిదిగా మార్చాలనే మా ప్రయత్నం అని తెలిపారు. సంతానోత్పత్తి బాధ్యత మహిళలది మాత్రమే కాదు, ఇద్దరి భాగస్వామ్య బాధ్యతగా గుర్తించాలి అని పేర్కొన్నారు.ఏ

## అడ్వాన్స్ గా కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్



హైదరాబాద్ వెలుతురు జూలై 23:
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకునే తప్పుడు నిర్ణయాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు లగ్గాచర్ల రైతు బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్య పాల్పడుద్దని పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని పలుసార్లు డిమాండ్ చేయడం హైడ్రా బాధితులకు అండగా ఆటో కార్మికులకు అండగా నిరుద్యోగులకు అండగా గ్రామపంచాయతీ కార్మికులకు ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరబెట్టాలని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఐటీ మున్సిపల్ శాఖ మినిస్టర్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నగారి కి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ అతి త్వరలో ఈ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నియమితులు కావాలని యాలాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని వేడుకుంటున్నాను

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్**

వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23
2025 - 26 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సిహెచ్. దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్న అర్హులైన షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు నూతన/ రెన్యువల్ పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు ఆన్ లైన్ లో ఈ - పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in ద్వారా సెప్టెంబర్ 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు తమ బ్యాంకు ఖాతా వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఆయా కళాశాలల యాజమాన్యాలు ఉపకార వేతనాల నమోదు ప్రక్రియ 100 శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2022- 23, 2023 - 24 విద్యా సంవత్సరాల పోస్ట్ మెట్రిక్ హార్డ్ కాపీలను జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలి

- **బుల్లెట్ కంటే శక్తివంతమైనది బ్యాలెట్**
- **గిరిజనులంతా ఏకతాటి పైకి వచ్చి పోరాటం చేయాలి**
- **తెలంగాణ బంజార, లంబాడీ, ఎరుకల తెగలను ఎస్టీ లు గా గుర్తించి 50 ఏళ్లు పూర్తి అయినందున స్వర్ణ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తాం**
- **అంతం కాదు ఆరంభం**
- **గిరిజన గాంధీ, మాజీ మంత్రి, ఎంపీ రవీంద్ర నాయక్**
- **తెలంగాణ మైదాన ప్రాంత గిరిజనుల ఐక్య వేదిక నిర్వాహకులు డాక్టర్ విశ్లావతు జగన్ నాయక్**
- **ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**



హైదరాబాద్, వెలుతురు జులై, 23:
పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో రిజర్వేషన్ కల్పించాలని, బుల్లెట్ కంటే శక్తివంతమైనది బ్యాలెట్ కాబట్టి గిరిజనులంతా ఏకతాటి పైకి వచ్చి ఐక్యమత్యం చాటాలని తెలంగాణ గిరిజన గాంధీ, మాజీ మంత్రి,మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ బంజార, లంబాడీ, ఎరుకల తెగలను ఎస్టీ లు గా గుర్తించి 50 ఏళ్లు పూర్తి అయినందున స్వర్ణ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తాం అని గిరిజన గాంధీ, మాజీ మంత్రి, ఎంపీ రవీంద్ర నాయక్, తెలంగాణ మైదాన ప్రాంత గిరిజనుల ఐక్య వేదిక నిర్వాహకులు డాక్టర్ విశ్లావతు జగన్ నాయక్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మైదాన ప్రాంత గిరిజనుల ఐక్య వేదిక తెలంగాణ మైదాన ప్రాంత గిరిజనుల ఐక్య వేదిక, గౌరవ జాతి పెద్దలు, నాయకులు, సోదరీ, సోదరులకు... రాం రాం, జై సేవాలాల్ అని నినదించారు. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనుల జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్టు, ఇతర సౌకర్యాలు లభిస్తాయి. 2014 కు పూర్వం సమైక్యాంధ్ర ప్రదేశ్ లో గిరిజనులకు (6) ఆరు శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 పది శాతం రిజర్వేషన్లు పెరిగాయి. కానీ, తెలంగాణ రాష్ట్ర గిరిజన జన జనాభాలో కేవలం మూడు జిల్లాల్లో (2) రెండు నుండి (3) మూడు శాతం జనాభా కలిగిన ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకే అసెంబ్లీలో (12) పన్నెండు, జిల్లాల్లో ఉండే ఏజెన్సీ ప్రాంతాల్లోనే పార్లమెంటులో (2) స్థానాలు కేటాయించి, రాష్ట్ర గిరిజన జనాభాలో (7) ఏడు నుండి (8) ఎనిమిది శాతం గిరిజనులు ఉండే 7 ఏడు మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా కేటాయించకుండ గత టిఅర్ఎస్ ప్రభుత్వం పెద్దలు తీరని అన్యాయం చేశారు. దీనిప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని (10) పది జిల్లాల్లోని కేవలం మూడు ఏజెన్సీ జిల్లాల గిరిజనులకే అసెంబ్లీ & పార్లమెంట్ చట్టసభల్లో అవకాశం కల్పించి మైదాన ప్రాంతం లోని (7) జిల్లాల మైదాన ప్రాంత గిరిజనులకు చట్టసభలకు రాకుండా నిరోధించారు అని అన్నారు.

రాజ్యాంగం స్పిరిట్ ప్రకారం ఏజెన్సీ ఏరియాలో మైదాన ప్రాంత గిరిజనేతరులు చట్టసభల్లోకానీ లోకల్బాడీ ఎన్నికల్లో గాని పోటీ చేసే అవకాశముండదు, కనుక ఆయా చట్ట సభల స్థానాలు ఆటోమేటిక్ గా గిరిజనులకే దక్కుతాయి కానీ మొత్తం పది (10) శాతం గిరిజన జనాభాలో ఏడు (7) శాతం గిరిజన జనాభా కలిగిన మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు ఇదే బిఅర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు లభించే రిజర్వేషన్లకు అదనంగా వారి జనాభా ప్రకారం మిగతా మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు వారికి లభించవలసిన 7 ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీ మరియు పార్లమెంటు స్థానాల యందు మైదాన ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు రిజర్వేషన్లు ఇవ్వకుండ ఘోరమైన అన్యాయాన్ని తలపెట్టి మైదాన ప్రాంతాలలోని గిరిజనుల హక్కులను కాలరాసారు. దీనిపై గిరిజన ముఖ్య నాయకులు ఈనెల తేదీ, 23 జులై 2025 బుధవారం రోజు మధ్యాహ్నం 2.00 రెండు గంటలకు గిరిజన భవన్, (విద్యుత్ భవన్), మింట్కాంపౌండు, హైద్రాబాద్ లో సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై కూలంకుషంగా చర్చించి అమలు చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ సలహా సూచనలు చేస్తారనీ గెలిపారు. ఈ చారిత్రాత్మక సమావేశానికి మీరు తప్పక రావాలని మనవి. 1) రాష్ట్ర గిరిజన జనాభాలో 70% మైదాన ప్రాంత గిరిజనులు ఉన్నటువంటి జిల్లాలు మహబూబ్నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ మరియు హైదరాబాద్లలో అసెంబ్లీ మరియు పార్లమెంటు యందు మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కెటాయించాలి. 2) తెలంగాణ ప్రజల చిరకాల కోరికను మన్నించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన సోనియ గాంధీ కి మరియు లోకసభప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కి ధన్యవాదాలు. 3) 1956 నుండి 1976 వరకు రిజర్వేషన్లు లభించక నష్టపోయిన తెలంగాణ బంజార, లంబాడి, ఎరుకల తెగలను 108/1976 యాక్టును పార్లమెంటులో ఆమోదింపజేసిన ఇందిరా గాంధీ కి మరియు స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి కి ధన్యవాదాలు. మరియు గిరిజనులకు 6% ఉన్న రిజర్వేషన్లను 10% పెంచుటకు కృషి చేసిన అప్పటి పార్లమెంటు సభ్యులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు. 4) తెలంగాణ బంజార, లంబాడి, ఎరుకల తెగలను ఎస్.టి.లుగా గుర్తించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణజయంతి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు. 5) ఇండియన్ ట్రైబల్స్ రిజర్వేషన్ ఇంప్లిమెంటేషన్ ఫ్రంట్ (ITRIF) ఐ టి ఆర్ ఐ ఎఫ్ తరపున రాష్ట్రపతి గారికి భారతదేశ గిరిజనుల జ్వలంత సమస్యల పరిష్కారానికి బహిరంగ లేఖ వ్రాయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, రమావత్ బోలా నాయక్, మహేందర్ నాయక్, రామ్ కోటి నాయక్, హనుమాన్ నాయక్, భిక్యా నాయక్, మలావత్ శంకర్ నాయక్, జవహర్ లాల్, సభావత్ భీముడు, భానోతు విక్రమ్, భూక్యా నాయక్, పాండు నాయక్, భిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

- **ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి**
- **ఎస్ఎఫ్ఐ జిల్లానాయకుడు కొండిగరి ప్రసాద్**




మంచాల వెలుతురు జులై 23:
మంచాల మండలం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు కొండి గరి ప్రసాద్ ఆధ్వర్యంలో మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాల మంచాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల పలు గ్రామాల్లో విద్యాలయాలు ప్రశాంతంగా బంద్ చేయించారు ఈ సందర్భంగా జిల్లా నాయకుడు కొండుగరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ మెస్ బిల్లుల వెంటనే విడుదల చేయాలి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంచాల మండలం కార్యదర్శి రాంచరణ్ ఉపాధ్యక్షుడు సాయిరాం ఆరుట్ల గ్రామకార్యదర్శి మంకు ప్రకాష్ ఎస్ఎఫ్ఐ నాయకులు ఆనంగల్లసన్నినితీష్ మణికంఠ భరత్ తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

### యాచారం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గౌర నరసింహ

**తెలుగుదేశం పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిశీలకుడు గుమ్మడి అంజిరెడ్డి**




యాచారం వెలుతురు జులై 23:
యాచారం మండలం కేంద్రంలో తెలుగు దేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం భువనగిరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు గుమ్మడి అంజిరెడ్డి హాజరుయ్యారు ముందుగా యాచారం మండలం తెలుగుదేశంపార్టీ మండల కమిటీని ఎన్నుకున్నారు మండలం అధ్యక్షుడుగా గౌర నరసింహ ఉపాధ్యక్షుడిగా నక్క వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా సపవత్ అర్జున్ నాయక్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నాల నరసింహ గుప్త నర్రె యాదగిరి కార్యదర్శులు కొమ్మ యాదయ్య గొట్ట రవీందర్ దేవరకొండ యాదయ్య కోశాదికారిగా ఇంజమల్ల దాసు ఎన్నిక అయ్యారు ఈ సందర్భంగా గుమ్మడి అంజి రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలి రాబోయే స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి ప్రతి గ్రామంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిని ఎన్నికల పోటీలోనిల పెట్టాలని అన్నారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకుడు చింతకింది చక్ర పణి ముదిరాజ్ జక్క రాంరెడ్డి వంగల కృష్ణ మెట్టు దామోదర్ రెడ్డి యాచారం మండలం నాయకులు కొల్లోజు విరచారి మంచాల మండలం అధ్యక్షుడు కొంగర వెంకట్ రెడ్డి రామిడి హర్షవర్ధన్ రెడ్డి దండు సుధాకర్ గౌడ్ పగడాల ఆనంద్ యాదవ్ వివిధ గ్రామాల తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23



జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ మేనేజర్ సాయికుమార్, వివిధ సంస్థల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 316 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా 45 మంది అభ్యర్థులను వివిధ సంస్థలలో ఉపాధి కల్పించేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగ సందర్భంగా భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న టిజిఓ నేతలు

హైదరాబాద్ వెలుతురు జూన్ 23:





తెలంగాణ గజెటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిజి ఓ ) రాష్ట్ర అధ్యక్షుడు ఎలూరి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడు బి. శ్యామ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి. కృష్ణయ్య యాదవ్, నగర అధ్యక్షుడు జి. వెంకట్, ఉపాధ్యక్షుడు బి. శ్రవణ్ గౌడ్ డాక్టర్ రామారావు. డాక్టర్ శ్రీరామ్ రెడ్డి. పరమేశ్వర్ రెడ్డి ఆయుష్ డిపార్ట్మెంట్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి. ప్రభాకర్. డాక్టర్ సునీత జోషి. డాక్టర్ నరసింహులు. డాక్టర్ శ్రీనివాసులు. డాక్టర్ గౌడ్ ఇతర టి జి ఓ నేతలు, అధికారులు కలిసి చార్మినార్ లోని యూనాని కాలేజీ , హాస్పిటల్లో టీజీవో ఆయుష్ , ఫోరం మరియు యూనాని సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భాగ్యలక్ష్మి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా బోనాలు సమర్పించి, తెలంగాణ జాతియ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా అలాంటి ఉత్సవాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వెల్లడించారు.

## తెలంగాణ బిజెపి బీసీ ఎంపీలు బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్లో గళం ఇప్పండి.

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



హైదరాబాద్ వెలుతురు జూలై 23:
ఈ నెల రోజులపాటు జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ బిజెపి బీసీ ఎంపీలు బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం గళం విప్పాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మన తోటి దళిత ఎంపీ సోదరులు వారి యొక్క హక్కుల సాధన కోసం రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేశారని అది రీతిలో ఇక్కడున్నటువంటి మన బీసీ ఎంపీలు కూడా అదే విధంగా పోరాటం చేసి మన జనాభా దామాషా ప్రకారం మనకు రిజర్వేషన్లు దక్కేలా గళం విప్పాలన్నారు.కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ బిజెపి బీసీ ఎంపీలు ఈటెల రాజేందర్,ఆర్ కృష్ణయ్య, ధర్మపురి అరవింద్ గార్లు పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించేంతవరకు పోరాడాలని అవసరమైతే బీసీల కోసం పార్టీకి రాజీనామా చేయాలని లింగంగౌడ్ వారికి విజ్ఞప్తి చేశారు

## ఘసంగారెడ్డి లో జరిగిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

**సంగారెడ్డి వెలుతురు జూలై 23:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.సంగారెడ్డిలో జరిగిన ఆషాఢ మాస బోనాల ఫలహారం బండి ఊరేగింపు సందర్భంగా జాజుల భాస్కర్ అన్నతో కలిసి నల్ల పోచమ్మ తల్లిని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బోనాలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నెలరోజుల పాటు పండగ వాతావరణం ఉంటుందని అన్నారు.ఆ తల్లి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని రాష్ట్రం అన్నిరంగాల్లో మెరుగైన వృద్ధి సాధించాలని కోరుకున్నారు.

## రామన్నపేటలో కాలుష్య సిమెంట్ పరిశ్రమ నిర్మిస్తే

# మరో పోరాటం తప్పదు

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.



**రామన్నపేటలో వెలుతురు న్యూస్ జులై 23:**

ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమ నెలకొల్పితే మరో ప్రతిఘటనా పోరాటం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బుధవారం రోజున హైదరాబాద్ నుండి సూర్యాపేట వెళు తున్న క్రమంలో స్థానిక రామన్నపేట సుభాస్ సెంటర్లో సిపిఎం మండల నాయకులను కలిసి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశీయ బడా పెట్టుబడిదారునైనా ఆదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పి పచ్చని పల్లెల్లో కాలుష్య భూతాన్ని పెంచి పోషించాలని చూస్తే కమ్యూనిస్టులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ప్రజా అభిప్రాయ సేకరణలో మండల వ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంగా,వ్యతిరేకించినా మళ్లీ దొడ్డి దారిన వచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని. పోరాటాల పురిటి గడ్డ అయిన రామన్నపేట ప్రజలు మరోసారి తిరగబడి ప్రతిఘటిస్తారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన రిపోర్టుని బహిర్గతం చేయాలని, వెంటనే సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయవద్దని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రిని త్వరలోనే కలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాటు శివకుమార్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, ఆముద ఆంజనేయులు, భావనలపల్లి సత్యం,కునూరు గణేష్, రాసాల రమేష్, పొట్లచెరువు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 23**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సుభాష్ సెంటర్లో కేకు కట్ చేసి మిఠాయి పంపిణీ కార్యకర్తలకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు పున్న రమేష్, మొహమ్మద్ నాసర్, గోదాస్ పృథ్వీరాజ్, మొహమ్మద్ రెహాన్, సాల్వేర్ లింగం, జిల్లా వెంకటేశం, కొత్తపల్లి అబ్రహం, కుమార్, మొహమ్మద్ అకరం, కోట సుధాకర్, బొడ్డు శంకరయ్య, గురుకు శివ, బత్తుల నవీన్, కుమార్, కేశవదాసు, వెంకటేశం, మీర్జా బషీర్ బేగ్, మొహమ్మద్ మన్సూర్, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, మేడి శంకరయ్య, మహమ్మద్ మహబూబ్ అలీ మీర్జా ఖదీర్ బేగ్, మొహమ్మద్ కరీం, చింతల కృష్ణ, మహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ అజార్, కక్కినేని రవీందర్, మహమ్మద్ జానీ, గాదె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు ఆమోదం కోసం కాంగ్రెస్ సర్కారు మడమ తిప్పని పోరాటం చేస్తుంది

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి జూలై 23 వెలుతురు:**



మాజీ మంత్రులు కేటిఆర్, హరీష్ రావు ల వ్యాఖ్యలు వింటుంటే రంగులు మార్చే ఊసరవెల్లి లు కూడా సిగ్గుపడతాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విమర్శించారు. బుధవారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బిసిలపై నిబద్ధత లేదు అని బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు చేసిన వ్యాఖ్యలపై, బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని బిఆర్ఎస్ సపోర్ట్ తో గెలిచిన బీజేపీ ఎంపీలకు సిగ్గు ఉంటే బిసి బిల్లుకు సపోర్ట్ చేయాలని మోడీ తెలంగాణ పై విషం చిమ్ముతున్న ఇప్పటికైన బీజేపీ నేతలు జిత్తులు మాని రాష్ట్ర అభివృద్ధి లో బాగస్వామ్యులు కావాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలుచేసే నిర్ణయం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చూపుతోందని, బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ లేకుండా పోవడంతో పాటు కార్యకర్తలకు కూడా గమ్యం లేకుండా పోయిందని, పార్టీలో అధికారం కోసం లోపాయికారిగా పోరు కొనసాగుతోందని.ప్రజల సమస్యలపైన వారికి దృష్టి లేకుండా పోయిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమానికి చేసిన పనులు ఏమిటో చెప్పాలని, బీసీలపై ప్రేమ ఉంటే బీసీ నేతను పార్టీ అధ్యక్షుడిగా నియమించాలని ఇప్పటి పరిస్థితిని గమనిస్తున్న ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ పార్టీ ఎన్నో కష్టాలను ఎదుర్కొని అధికారంలోకి వచ్చిందని, పార్టీలో వ్యక్తిగత కోపాలు, ఫిరాయింపులకు చోటు లేకూడదని ఇతర పార్టీలు మనలో ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నిస్తున్నాయని, కార్యకర్తలు అపోహలకు లోనుకాకుండా పార్టీ పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని తెలిపారు. కేటిఆర్ కల్లు తగిన కోతిలాగా మాట్లాడుతున్నారని అన్నారు. సొంత చెల్లె కవితే కేటిఆర్ మాట వినట్లేదు ముఖ్యమంత్రి పై కేటిఆర్ భాషను సరిదిద్దుకోవాలి కవిత చేసిన లిక్కర్ దందా దేశంలో ఎవరు చేయలేదు అని అన్నారు. కేటిఆర్ ,హరీష్ రావు మాటలు చూస్తుంటే రంగులు మార్చే ఊసరవెల్లి లు కూడా సిగ్గు పడతాయి అన్నారు. రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ లో ఉండు అని కవిత అంటుంది. అభివృద్ధి కోసం మడమ తిప్పని యోధుడు లాగ ఎన్ని సార్లు అయినా డిల్లికి పోతాడు, మీలాగా అవినీతి సొమ్ముతో కొనుక్కున్న సొంత ఫ్లైట్ లో డిల్లికి పోవట్లేదు కదా, కేటిఆర్ కు గర్వమే కాదు నోటి దూల, అహంకారంతో అధ:పాతాళానికి పోయిండు అని అన్నారు. కేసీఆర్ కుటుంబంలో నెలకొన్న అంతర్గత కుమ్ములాట వల్ల రాష్ట్రంలో అశాంతి నెలకొంటున్నది అని, మొదట మీ కుటుంబ సమస్యలను పరిష్కరించుకోలేని మీరు రాష్ట్ర సమస్యలను ఏం పరిష్కరిస్తారు అని ఎద్దేవా చేసారు. బీఆర్ఎస్ హయాంలో రేవంత్ రెడ్డి, కోదండరెడ్డి, మందకృష్ణమాదిగ వంటి వారిని అరెస్టు చేసిన మీకు ఇవాళ కేసులు, అరెస్టులు అంటే ఎందుకు భయపడుతున్నారు. లక్షల కోట్లు దోచుకున్న దొంగలు మీరే బయట తిరుగుతుంటే తెలంగాణ సమాజం మిమ్మల్నెందుకు సహించాలి. మిడిమిడి జ్ఞానంతో కాళేశ్వరం కట్టారని ఇప్పుడు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారు. కాళేశ్వరం ఇంత గొప్ప ప్రాజెక్టు అని చెప్పుకున్న వారు ఇప్పుడు ఆ గొప్పతనం మాదే అని చెప్పుకోవడానికి ఒక్కరూ ముందుకు రావడం లేదు అని రాష్ట్ర ఆర్థిక వెసులుబాటు లేని కారణంగానే కొన్ని పథకాల అమలు ఆలస్యం అవుతోందని త్వరలోనే అన్ని పథకాలు అమలు అవుతాయి అని అన్నారు. తొమ్మిదేళ్లుగా మీరిచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇవాళ కాంగ్రెస్ హామీలపై మాట్లాడితే నడువదు అని అన్నారు. బంగారు తెలంగాణ ఏమో గాని రాష్టాని అప్పులపాడు చేసిండు చింతమాడక చింటూ కాక రాష్ట్రాన్ని దివాలా తీసిండు 10 సంవత్సరాలలో ఏది చేసినా స్కాములు తప్ప అభివృద్ధికి నోచుకోలేదు తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఇదేనా దోచుకోవడానికి దాచుకోవడానికా ప్రశ్నిస్తుంది తెలంగాణ ప్రజానీకం అని అన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించేలా రాహుల్ గాంధీ ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆలోచనలతో నిబద్ధత తో కులగణన చేసిండు, బిసి బిల్లు కోసం సీఎం రేవంత్ మడమ తిప్పని మాట తిప్పని పోరాట యోధుడుగా పోరాటం చేస్తుండు, రేవంత్ రెడ్డి లీకు వీరుడు అని అంటున్నారు. రేవంత్ రెడ్డి లీకు వీరుడు కాదు పోరాట యోధుడు కేవలం 18 సంవత్సరాలలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షుడుగా, ముఖ్యమంత్రిగా అయిండు అని, రేవంత్ రెడ్డి యూత్ ఐకాన్ రేవంత్ రెడ్డిని చూసి యువత రాజకీయాల్లోకి రావాలని ఆసక్తి చూపిస్తున్నారు అన్నారు. ఇప్పుడు వచ్చింది ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇది రేవంత్ అన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎన్నో ఇంకా ఎన్నో పథకాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాం అని అన్నారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే వారి సంగతి బీసీ సంఘాల నాయకులే చూడాలి అని అన్నారు.

## అచ్చంపేట ఆర్టీసీ లో 200 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు

### - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వెల్లడి





**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 24:**

తెలంగాణ ఆర్టీసీ, ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్టీసీ డిపో వద్ద 200 కోట్ల ఆర్టిసి ప్రయాణాలు జరిగిన సందర్భంగా ఆర్టీసీ సంబురాల కార్యక్రమంలో ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ ,సిబ్బంది అధికారులకు అభినందనలు మహిళా ప్రయాణికులకు రు 6,680 కోట్లు ఆదా అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలందరికీ ఉచిత రవాణా సౌకర్యం మరో మైలురాయిని అధిగమించిందని తెలిపారు. ఎన్నికల హామీలలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం జరిగింది. ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం జరిగిందని ఆర్టీసీ ఉచిత ప్రయాణాల సంబురాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, అధికారులు కార్మికులు సిబ్బంది ప్రయాణికులు ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు

# మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ

### మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూలై 23:**

జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా,







ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో సాంకేతికతతో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుంది తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమి అన్ని చర్యలను చెప్పటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు – మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, ఫ్యాక్టు చెక్, మొదలగునవి టెక్నికల్ గా ఏలా ఉపయోగించాలో జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం– 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, నాయకులు మాజీద్, టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి మేకల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ పి.సి. వెంకటేశం, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాలను సొంత ఖర్చులతో పెయింటింగ్ వేసి సుందరీకరించిన పాఠశాల, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు





**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూలై 24:**

అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాలను ఆపాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆ పాఠశాల అభివృద్ధికి బాటలు వేశారు ఆ పాఠశాల ఉపాధ్యాయుల ఆర్థిక సహాయంతో 75 వేల తో పాఠశాల కు పెయింటింగ్ (colour paints) వేయించి సుందరీకరించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులే వారి కృషితో పాఠశాలను సుందరీకరించడం వలన సిబ్బందితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దార్థ్ మహాదేవ్ ఏ ఏ పి సి చైర్మన్ పెర్మల.బక్కమ్మ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హర్యానా గవర్నర్ ను కలిసిన భాజపా నాయకులు రామ్మోహన్ గౌడ్

**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ను క్యాంపు కార్యాలయం లో భాజపా సీనియర్ నాయకులు మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా రామ్మోహన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ ఎంపీగా అలాగే భాజపా పార్టీని జాతీయ స్థాయిలో స్థానికత నుండి జాతీయ స్థాయి వరకు ప్రజాసేవ కు అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. దత్తాత్రేయ అనుసరసరణతో పార్టీని స్థానికత నుండి రాష్ట్ర జాతీయ స్థాయి వరకు ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బీఆరెస్ పార్టీల నాయకులు బీసీ రిజర్వేన్ల విషయం లో మాట్లాడుతున్న మాయ మాటలను సామాన్య ప్రజలు గుర్తించాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా పార్టీ నూటికి తొంబై స్థానాలు గెలుచుకుంటామని ఘంటాపథంగా నొక్కి వ్యాఖ్యానించారు.ఈసందర్భంగా మెదక్ ఎంపీ నియోజకవర్గ సెగ్మెంట్ లలో కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని మీడియా ద్వారా తెలిపారు.

## ప్రమాదవశాత్తు అమరోజు సాయిబాను మృతి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 23**

పిర్యాదు అయిన శివనేనిగూడెం గ్రామానికి చెందినా అమరోజు సాయి చంద్ స్వంత అన్న అయిన అమరోజు సాయి బాను, 30 సంవత్సరం, అను అతను తేది 22.07.2025 రోజు ఉదయం 10.00 గంటలకు రామన్నపేట కు పని నిమిత్తం వచ్చి, తిరిగి ఇంటికి ప్యాసింజర్ ఆటో %బ్రూ 24ా% 9094 వెనుకాల కూర్చొని వెళ్ళుతుండగా, అంబేద్కర్ బొమ్మ దగ్గర నుండి వేలుతుండగా, ఆటో డ్రైవర్ బచ్చ వెంకటేష్ ఆటో ను అతివేగంగా, అజాగ్రతగా నడపడం వల్ల తలకు లోపటి గాయం అయి ముక్కులో నుండి రక్తం బయటకు వచ్చినది తరువాత చుట్టుపక్కల వాళ్ళు వెంటనే 108 అంబులేన్స్ లో కామినేని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినారని డాక్టర్ లు నిర్దారించినారని, పిర్యాదు రాగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామ. రామన్నపేట పోలీస్ స్టేషన్.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్య సంస్థల బంధు విజయవంతం

**- పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్**



**జహీరాబాద్ వెలుతురు జూలై 23:**
రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్య సంస్థల బంధు కి పిలుపునివ్వడం జరిగింది. ప్రధానంగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టడానికి ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని ప్రధాన డిమాండ్లత విద్యా సంస్థల బందుకు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. అనంతరం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూ పట్టణంలో నడుస్తున్న గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గవర్నమెంట్ స్కూల్ గర్ల్స్ స్కూల్ నడుస్తున్న స్కూళ్లను బందు నిర్వహించడం జరిగింది ప్రధానంగా ఇంటర్మీడియట్ కళాశాలలో గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకం తీసుకువచ్చి మళ్లీ నిలుపుదల చేశారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే దానిని అమలు చేస్తామని చెప్పిన హామీని ఇప్పటి వరకు నెరవేరలేదు. ఇంటర్ విద్యలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయకుండా, ఇంటర్ బోర్డును ఎత్తివేయాలని ఆలోచనలు చేస్తోంది. కార్పోరేట్ నారాయణ, శ్రీ చైతన్య విద్యా మాఫియాను అడ్డుకోకుండా అండదండలు ఇస్తూ, వారికి ఫీజులను వసూళ్లు చేసుకోవటానికి అవకాశాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో ఫీజుల దోపిడీని యదేచ్ఛగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు కొనసాగిస్తున్నాయి. వాటి నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా వారే ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల ప్రారంభోత్సవాలకు హాజరవుతూ ప్రోత్సహిస్తున్నారు. దీని కోసం వేసిన విద్యా కమిషన్ సిఫార్సులు కూడా అమలు చేయడం లేదు. తక్షణమే రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించి బడి బస్సులు నడపాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థులకు పెండింగ్లో స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఫీజులు విడుదల చేయాలని విద్యార్థులు రోడ్లపైకి వచ్చి మరీ ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అందుకే విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వ పాలకులు స్పందించటం లేదు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఒ, డీఈఓ పోస్టులు భర్తీ చేయాలి. జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలి. బెస్ట్ అవైలబుల్ సస్కీం బకాయిలు విడుదల చేయాలి. ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేసి చదువులను కాపాడేందుకు జరుగుతున్న ఈ విద్యాసంస్థల బంద్ బందుకు సహకరించిన ప్రజానీకానికి ప్రైవేటు యజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ నాయకులు ఎండి ఇస్మాల్, మహేష్, పౌల్రాజ్, ఆకాష్, డివైఎఫ్ఐ జహీరాబాద్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ టౌన్ ప్రెసిడెంట్ హరీష్, కమిటీ సభ్యులు మల్లేష్, ఇస్మాయిల్, అభి ,చిన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

**- వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ విస్మరించింది...**



**కరీంనగర్ వెలుతురు జూలై 23:**
కాంగ్రెస్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి , రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో , వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచిపోయిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ బేషరతుగా అమలు చేయాలని , వరంగల్ రైతు డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, పది రకాల పంటలకు వరి, మొక్కజొన్న, కందులు , సోయాబీన్ , పత్తి , మిర్చి , పసుపు , ఎర్రజొన్న , చెరుకు , జొన్న పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని , రైతు భరోసా ఎకరాకు 15 వేలు చెల్లించాలని, రైతు భరోసాను కౌలు రైతులకు వర్తింపజేయాలని , వ్యవసాయ కూలీలకు 12 వేలు చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించాలని, పండ్ల తోటను ఆదుకోవాలని , ప్రతి జిల్లాలో విజిలెన్స్, మానిటరింగ్ విభాగం ఏర్పాటుచేసి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి., జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ సమావేశం

**- యూనియన్ లో చేరిన జహీరాబాద్ జర్నలిస్టులు..**



**జహీరాబాద్ వెలుతురు జూలై 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ సమావేశం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఇంచార్జ్ షేక్ మహెబూబ్ పాల్గొన్నారు. అనంతరం మహెబూబ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పిల్లలకు స్కూల్ ఫీజు పై 50 శాతం రాయితీ ఇవ్వాలని, ఆ రాయితీ కొన్ని స్కూల్ లలో అమలు అవుతుంది మరి కొన్ని స్కూల్ లలో అమలు కావడం లేదని అలాంటి పాఠశాలలపై డి ఈ ఓ చర్యలు తీసుకోవాలి అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ లకు డబుల్ బెడ్ రూమ్ విషయం పై పై స్థాయి అధికారులతో మాట్లాడి డబుల్ బెడ్ రూమ్ లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ యూనియన్ లో జహీరాబాద్ కు చెందిన కొంతమంది జర్నలిస్టులు యూనియన్ లో చేరారు. వారిని తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఇంచార్జ్ షేక్ మహెబూబ్ సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం సీనియర్ జర్నలిస్ట్ జ్యోతి న్యూస్ సంజీవ్ కుమార్ పాటిల్. బిగ్ టీవీ ఎలక్ట్రానిక్ మీడియా హరికృష్ణ. జ్యోతి న్యూస్ రిపోర్టర్ విజయ్ కుమార్. జర్నలిస్ట్ లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ యూరియా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23**



రైతు సంక్షేమంలో భాగంగా వ్యవసాయ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ యూరియా పక్కదారి పట్టి దుర్వినియోగం కాకుండా టాస్క్ బృందాలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రాయితీ యూరియాను రైతులకు అందిస్తుందని, ఇదే అదనుగా నకిలీ యూరియాను తయారుచేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనివల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ చర్యలు నివారించేందుకు మండల, డివిజన్, జిల్లాస్థాయి బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి బృందంలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉంటారని, డివిజన్ స్థాయి బృందంలో రాజస్వ మండల అధికారి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఎ. సి. పి./ డి. ఎస్. పి. ఉంటారని, జిల్లా స్థాయి బృందంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారి, డి. సి.పి. ఉంటారని తెలిపారు. బృంద సభ్యులు తమ పరిధిలోని అనుమానిత తయారీ కేంద్రాలు, అనధికారక డి.ఈ.ఎఫ్. ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించాలని, తనిఖీల సమయంలో అనుమానిత యూరియా నిల్వలు లభించినట్లయితే స్వాధీన పరుచుకోవాలని, యూరియా నమూనా సేకరించి వేప నూనె పూత ఉండడంపై ల్యాబ్ పరీక్ష నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బృంద సభ్యులు తాము తనిఖీ చేసిన నివేదికలు ప్రతివారం జిల్లా వ్యవసాయ అధికారికి తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

**- మహిళా సంఘాల వ్యాపారాలకు ప్రభుత్వం చేయూత అందిస్తుంది**

**- అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద**






**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23**
పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేటలో గల సాయిమిత్ర గార్డెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అమలు చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరయ్యాయని, బేస్మెంట్ వరకు నిర్మించుకున్న దాదాపు 1 వేయి మంది లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, తద్వారా బిల్లు మంజూరు ప్రక్రియ త్వరగా జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదల సొంతింటి కలల నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడంతో పాటు 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ దాదాపు 18 వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలపై ఒక్క పైసా భారం పడకుండా ఉచిత ప్రయాణం అందిస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు 900 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, 3 నెలల సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకం ద్వారా 9 వేల కోట్ల రూపాయలు వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, రుణమాఫీ పథకంలో భాగంగా 23 వేల కోట్ల రూపాయలు రైతు రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దినసరి కార్మికులకు కనీస వేతన ధరను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, సింగరేణి సంస్థలో పొరుగు సేవల పద్ధతిలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచేందుకు సింగరేణి సి.ఎం.డి తో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ లో 3 వేల 882 నూతన రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 8 వేల 340 మందిని కార్డులలో భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పథకం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా శక్తి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేకుండా రుణ సదుపాయాన్ని కల్పించి బ్యాంకు లింకేజీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం బ్యాంకు లింకేజీ ద్వారా 468 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, జైపూర్, మందమర్రి మండలాలకు చెందిన 1 వేయి 31 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం అందించడం జరిగిందని తెలిపారు. మహిళలు చిన్న పరిశ్రమలతో పాటు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపారాలు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వడ్డీ లేని రుణాలను అందించి వ్యాపారాలను స్థాపించి నిర్వహించేలా చేయూత అందిస్తుందని తెలిపారు. 5 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయంలో 7 శాతం వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందని, సంక్షేమ పథకాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు మహిళల సంఘాలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులలో ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి మహిళ స్వయం సహాయక సంఘాలకు దాదాపు 50 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో దాదాపు 510 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని, ఇందులో స్వయం సహాయక సంఘాల సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థుల ఫేస్ రికగ్నైజేషన్ తో హాజరు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు 70 శాతం హాజరు నమోదు అవుతుందని, దీనిని 85 నుండి 90 శాతానికి పెంపొందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్న యూనిట్ తో వ్యాపారం ప్రారంభించి పెద్ద యూనిట్ ల వరకు ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 6 వేల మంది మహిళలు రుణం పొంది యూనిట్లను ప్రారంభించి నిర్వహిస్తున్నారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. అనంతరం 161 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14 కోట్ల 80 లక్షల రూపాయల రుణ సదుపాయం చెక్కును అందించారు. 6 లక్షల 30 వేల 487 రూపాయల రుణబీమా చెక్కును 6 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23**
వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, ప్రజలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వైద్య సేవలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో అవసరం అయినా వైద్య పరికరాల కొరకు అందించిన ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతుందని, ప్రతిరోజు 800 నుండి 1 వేయి మంది ప్రజలు ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పటి అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధునాతన సాంకేతిక పరికరాలు, వార్డులు ఇతర అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యత పరిశీలించడం జరిగిందని, ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో జ్వరం వార్డును ఏర్పాటు చేసి 150 పడకలను అందుబాటులో ఉంచడం జరిగిందని, బెల్లంపల్లి, చెన్నూర్ లలో గల 100 పడకల సామాజిక ఆసుపత్రులు, లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల సామాజిక ఆసుపత్రిలో జ్వర బాధితుల కొరకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పక్క జిల్లా అయిన ఆసిఫాబాద్, పక్క రాష్ట్రం లోని సిర్వంచ నుండి 4 మంది మలేరియా బాధితులు వైద్య సేవలు పొందుతున్నారని, జిల్లాలో మలేరియా కేసులు లేవని తెలిపారు. బయట నుండి వచ్చిన వారి ద్వారా మలేరియా వ్యాప్తి చెందకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడం, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ పిచికారి చేయడం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని, వ్యాధుల నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య చికిత్స పొందాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వైద్య రంగాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణాలను చేపట్టిందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆషాడ బోనాలు, శాకంబరీ ఉత్సవాలు, గోరింటాకు వేడుకలు.

**- సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు స్వరూప రాణి దేవేందర్**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23**

మందమర్రి ఇల్లందు క్లబ్ లో,ఆషాడ మాసం సందర్భంగా, బుధవారం అమ్మవారికి బోనాలు సమర్పించి, శాకాంబరి ఉత్సవాలు, గోరింటాకు వేడుకలను సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు, స్వరూప రాణి దేవేందర్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల సతీమణులు, మహిళలు, యువతులు, ఒకరికొకరు గోరింటాకు పెట్టడం, అమ్మవారికి లేడీస్ క్లబ్ సభ్యులు బోనాలను సమర్పించారు.

ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షురాలు, స్వరూప రాణి మాట్లాడుతూ, ప్రతి ఏడాది ఆషాడ మాసంలో వర్షాలు పడడం వలన వాతావరణం చల్లబడి ఒంట్లో వేడి అలాగే ఉంటుందని, బయటి వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు కనుక గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉన్నందున, రోగ నిరోధక శక్తిని పెంచి రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ అధ్యక్షులు స్వరూప, కార్యదర్శి మనీ, ట్రెజరర్ కవిత, జాయింట్ ట్రెజరర్, సుజాత, కమిటీ సభ్యులు సుల్తానా, శ్రీలత, రాధిక, తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అస్తిత్వాన్ని త్యాగం చేసిన ముంపు గ్రామస్థులకు ఇందిరమ్మ ఇండ్లు






**మునుగోడు వెలుతురు జూలై 23:**

ప్రజా ప్రయోజనాల కోసం తాము పుట్టిన నేలను, పెరిగిన వాతావరణాన్ని, వారసత్వ గురుతులను, పెనవేసుకున్న బంధాలను, గ్రామీణ అస్తిత్వాన్ని త్యాగం చేసిన ముంపు గ్రామస్తులకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ భరోసా లభించింది... శివన్న గూడెం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లులను మంజూరి చేయించారు గౌరవ ఎమ్మెల్యే... ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 53 మంది నిర్వాసితులకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు.. మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం మీ నివాసాలను మీ భూములను, మీరు పెరిగిన వాతావరణన్ని, మీ అస్తిత్వాన్ని త్యాగం చేశారని ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం లోని ప్రతి నిర్వాసితునికి అండగా ఉంటానన్నారు భరోసా ఇచ్చారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు.

# ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

**- బిఎసిలో అంగీకరించిన ప్రభుత్వం**



**న్యూఢిల్లీ,జూలై23( వెలుతురు):**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు- దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్టు- ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ- (బీఏసీ ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్షంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు-బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు- తెలుస్తోంది.

# సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 23**

జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా సి.ఎం.ఆర్. లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2023 - 24 సంవత్సరం రబీ కి సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను ఈ నెల 27వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2024 - 25 సంవత్సరం రబీకి సంబంధించి సి.ఎం.ఆర్. ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యాన్ని కేటాయించడం జరగదని, లక్ష్యసాధనలో అలసత్వం వహించిన రైస్ మిల్లర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులను సందర్శించి కేటాయించిన ప్రకారం ధాన్యం నిల్వల వివరాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నల్మాసు కాంతయ్య, రైస్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కార్మికులు, ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యుల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

**- వైద్య పరీక్షలకు భారీగా హాజరైన కార్మికులు..**

**- వైద్య శిబిరంలో ఆరోగ్యపరీక్షలు చేసుకున్న మంత్రి పొన్నం...**



**హైదరాబాద్ వెలుతురు జూలై 23:**

జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో కృష్ణకాంత్ పార్క్ లో జీహెచ్ఎంసీ కార్మికులు ,ఉద్యోగులు ,పొదుపు సంఘాల సభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం రోజున హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగావైద్య శిబిరం లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.వైద్య







పరీక్షల కోసంజీహెచ్ఎంసీ కార్మికులు భారీగా హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగాజీహెచ్ ఎంసీ కార్మికులకు హెల్త్ కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, కలెక్టర్ దాసరి హరిచందన, కార్పొరేటర్లు , అజారుద్దీన్, నవీన్ యాదవ్ తదితర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాల్లో హెల్త్ క్యాంప్ లో ఏర్పాటు చేయడం జరుగుతుంది ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దవాఖాన కు పోకుండా ఏ పరీక్షలైన ఇక్కడే తీసేలా అవసరమైన చికిత్స ఆసుపత్రికి పంపించేలా ఇక్కడ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగింది హైదరాబాద్ రాష్ట్ర రాజధాని ఇక్కడ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండడానికి జిల్లా రెవెన్యూ , మున్సిపల్ ,మెడికల్ సిబ్బంది కలిసి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అందరూ ఇక్కడ వైద్య పరీక్షలు చేసుకోండి ఉచిత మందులు ఇస్తారు 169 బస్తీ దవాఖాన లు,91 ప్రైమరీ హెల్త్ సెంటర్లు ,11 స్పెషాలిటీ ఆసుపత్రులు ఇక్కడ ఉన్నాయి..30 ఏరియాల్లో ఈ హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది.. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏ పని అయినా చేసుకుంటాం ఆరోగ్యంగా ఉండడానికి అవసరమైన వైద్య పరీక్షలు ప్రభుత్వమే చేస్తుంది నిన్నటి వరకు బోనాల పండుగ అయింది..సీజనల్ మారుతుంది... వాతావరణ మార్పు వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉంది మీ ఆరోగ్యాలు కాపాడడానికి మీ ఏరియకు వైద్య బృందాలు వస్తున్నాయి పేదలకు అండగా ఉండాలని ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని పంపిణీ చేస్తున్నాం 10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు ఇస్తున్నాం 53 వేల రేషన్ కార్డులు హైదరాబాద్ లో పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయి 2 లక్షల 31 వేల కొత్త యూనిట్లు వస్తున్నాయి మీ ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం ఆర్టీసీ లో





మహిళలు 200 కోట్ల ఉచిత టికెట్లు మైలురాయి దాటుతుంది.. మహిళలకు శుభాకాంక్షలు గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించడానికి మెస్ చార్జీలు పెంచాం ఈ ప్రభుత్వం మీద ఆశీర్వదించండి..ప్రజా పాలన ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది చదువుకున్న వారికి 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం హైదరాబాద్ లో ఉన్న ప్రతి వ్యక్తి హెల్త్ క్యాంప్ వినియోగించుకోవాలి..

# వసతి గృహాలలో కనీస మౌలిక సదుపాయాలు ఉండాలి

**- సరిపడా బాత్రూమ్స్, టాయిలెట్స్, శుభ్రమైన కిచెన్, డైనింగ్, దోమలు రాకుండా మెష్ ఉండేలా మొదటి ప్రాధాన్యత**

**- అపుడే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు**

**- క్వాలిటీ ఎడ్యుకేషన్ ఎంత ముఖ్యమో, విద్యార్థుల ఆరోగ్యం అంతకన్నా ముఖ్యం**

**- వసతి గృహాల ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్స్ ఆలోచనా విధానంలో మార్పు రావాలి**

**- నియోజకవర్గ వ్యాప్తంగా వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య, మౌలిక సదుపాయాలపై ఆరా**

**- నియోజకవర్గ వ్యాప్తంగా వసతి గృహలలో మెరుగైన మౌలిక సదుపాయల కల్పన కు మాస్టర్ ప్లాన్**

**- వసతి గృహాల అధికారుల సమీక్ష సమావేశం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జూలై 23:**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా బాలికల విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల సంఖ్య, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై ఆయా రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్లతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు, చండూరు నాంపల్లి మర్రిగూడెం, నారాయణపూర్ చౌటుప్పల్ కేజీబీవీ లతో పాటు... నారాయణపూర్ లోని గిరిజన బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, మునుగోడు లోని వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలోని మైనార్టీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు... చౌటుప్పల్ పట్టణంలోని బంగారిగడ్డ లో గల తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలికల గురుకుల పాఠశాల, సర్వేల్ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలు వాటి పరిష్కారం పై సుదీర్ఘంగా చర్చించారు...

నాణ్యమైన విద్య ఎంత ముఖ్యమో విద్యార్థుల ఆరోగ్యం అంతకన్నా ముఖ్యమని, వసతి గృహాలలో సరిపడా బాత్రూమ్స్ టాయిలెట్స్, శుభ్రమైన కిచెన్ డైనింగ్, దోమలు రాకుండా కిటికీలకు మెష్ ఉండేలా చూసుకోవాలని తద్వారా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని అన్నారు... నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఒక్కో రెసిడెన్షియల్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, వారికి సరిపడా మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు... ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా బాలిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మౌలిక సదుపాయాలు లేవని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి స్పెషల్ ఆఫీసర్లు తీసుకొచ్చారు... రెసిడెన్షియల్ పాఠశాలలో అత్యవసరంగా చేసే పనులను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు...

ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో కనీస అవసరాలు ( బేసిక్ నీడ్స్ ) తీర్చడానికి కావలసిన సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.. రెసిడెన్షియల్ పాఠశాలలను మైంటైన్ చేసే అధికారులు, ప్రిన్సిపాళ్ల ఆలోచన విధానంలో మార్పు రావాలని సూచించారు.. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుతున్నారని ప్రతి ఒక్కరూ డెడికేటెడ్ గా పనిచేసి పరిణితి చెందిన విద్యార్థులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు..నియోజకవర్గ వ్యాప్తంగా వసతి గృహాలలో మెరుగైన మౌలిక సదుపాయల కల్పన కు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామని, రెసిడెన్షియల్ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.. డైట్ చార్జిలు పెంచిన తర్వాత కూడా భోజనంలో నాణ్యత పెరగలేదని విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చారని.. విద్యార్థులకు భోజనం ఎలా పెడుతున్నారనే విషయాలు తెలుసుకోవడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు

ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్ళు వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# దళిత యువకుడిపై దాడి అంటూ దుష్ప్రచారం

**- మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడి**






**అమరావతి,జూలై23( వెలుతురు):**

మంత్రి వాసంశెట్టి సుభాష్ అనుచరులు ఓ దళిత యువకుడిపై దాడి చేశారంటూ సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సుభాష్ స్పందించారు .. అమరావతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. మొన్న అమలాపురం ఘటనలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది డబ్బులు తీసుకున్నారు.. ఉద్యోగాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు దాడి చేశారని తెలిపారు.. అయితే, దాడి చేసినవారు. నా అనుచరులు అని వైసీపీ బ్యాచ్.. నా పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.. అవసరం లేని విషయాలు ట్రోల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో దాచుకున్న జగన్ మద్యం తాగి మాట్లాడుతున్నారు అంటూ ఎద్దేవా చేశారు.. ఇక, నా అనుచరులు దాడి చేశారు అంటున్నారు.. అనుచరులు అంటే నా తో తిరిగారా..? నా కారు ఎప్పుడైనా ఎక్కారా..? అని ప్రశ్నించారు మంత్రి వాసంశెట్టి సుభాష్.. ఇక, సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందన్నారు మంత్రి సుభాష్.. అర్హులు అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్న ఆయన.. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం అని ప్రకటించారు.. సంక్షేమంతో పాటు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టామని వెల్లడించారు.. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఐటీలో పెట్టుబడులు వస్తున్నాయి.. యువతకు కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయని మంత్రి వాసంశెట్టి సుభాష్.. వెల్లడించారు

# కమలంలో కల్లోలమేనా...



హైదరాబాద్, జూలై23( వెలుతురు):

దాపరికమేమీ లేదు. దాచినంత మాత్రాన దాగదు. భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా మిగతా వారంతా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే.. ఇప్పుడు ఎంపీలుగా ఉన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, గోడం నగేష్, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ వంటి వారంతా ఇతర పార్టీల లో గతంలో పనిచేసినవారే. రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారుఈటెల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఇటీవల మాటల తూటాలు బయటికి వచ్చాయి. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఏమన్నారో తెలియదు గాని.. ఈటల రాజేందర్ అన్న మాటలు మాత్రం మీడియాలో సంచలనంగా మారాయి. కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి. ఇద్దరి మధ్య ఏకంగా వార్ నడుస్తోందని.. 8 మంది పార్లమెంటు సభ్యులను తెలంగాణ నుంచి గెలిపించి పంపిస్తే.. చివరికి వారు చేస్తోంది ఇది అని రాసింది. ఇంత జరిగిన తర్వాత తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఒక సర్క్యులర్ జారీ చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఎవరూ మాట్లాడవద్దని.. అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఆ యుద్ధానికి తాత్కాలిక ముగింపు మాత్రమే ఆయన ఇచ్చారు..ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేసిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అతని అనుచరులు కూడా సైలెంట్ అయిపోయారు.. ఆ తర్వాత బోనాల వేడుకలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి కూడా ఉన్నారు. ఇద్దరు కలిసి భోజనం కూడా చేశారు. ఒకానొక దశలో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని వార్తలు కూడా వచ్చాయి. దానిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఢిల్లీలో తెలంగాణ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యారు. వీరిలో డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, గోడం నగేష్, ధర్మపురి అరవింద్, విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సికింద్రాబాద్ ఎంపీ, కరీంనగర్ ఎంపీ ఇందులో కనిపించలేదు.. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వీరంతా కూడా ఢిల్లీలో ఉన్నారు.విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ విప్ గా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రాంత పార్లమెంట్ సభ్యులకు ఢిల్లీలోని ఆయన తన అధికారిక గృహంలో విందు కూడా ఇచ్చారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కిషన్ రెడ్డి సౌమ్యుడు కాబట్టి.. ఆయన గురించి పెద్దగా ప్రస్తావన ఉండడం లేదు.. కానీ ఎటొచ్చీ బండి సంజయ్ గురించే చర్చ నడుస్తోంది. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కి మిగతా ఎంపీలకు మధ్య గ్యాప్ ఉందని.. అందువల్లే ఆయనను విశ్వేశ్వర్ రెడ్డి పిలవలేదని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు పార్టీలో ఎంపీలకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కి అంతరం పెరిగిపోయిందని.. ఈటెల రాజేందర్ కు మిగతా ఎంపీల సపోర్టు ఉందని.. అందువల్లే ఈ ఫోటోలు బయటికి వచ్చాయని ప్రచారం నడుస్తోంది. అయితే దీనిపై భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా విభాగం స్పందించే లోగానే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. వివరణ ఇచ్చే లోగానే వ్యతిరేక ప్రచారం జోరందుకుంది. 8 మంది పార్లమెంట్ సభ్యులను గెలుచుకొని.. అసెంబ్లీ ఎన్నికల్లో పర్వాలేదు అనుకునే స్థాయిలో సీట్లు సాధించుకొని.. కొన్ని జిల్లాలలో పట్టు సాధిస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఇలా అంతర్గత లుకలుకలతో ఇబ్బంది పడడం.. సోషల్ మీడియాలో చర్చనీయాంశం కావడం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతోంది. మరి ఈ పరిణామాలకు రామచంద్రరావు ఎలా చెక్ పెడతారో చూడాల్సి ఉంది.

# కవితను వాస్తు దోషం పీడిస్తోందా

హైదరాబాద్, జూలై23( వెలుతురు):



ఇంటి వాస్తు.. ఇది చాలామంది నమ్మకం. ఈ వాస్తు బాగుంటేనే మనకు మంచి జరుగుతుంది అని.. తాము చేసే అన్ని కార్యక్రమాలలో విజయం సాధిస్తామని నమ్ముతూ ఉంటారు. అందులో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారిన ఎమ్మెల్సీ కవిత కూడా వాస్తు మార్పులు చేయిస్తున్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఆమె హైదరాబాదులో గాంధీనగర్లోని ఓ అపార్ట్మెంట్లో నివాసం ఉండేవారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కవితకు సరైన నివాసం లేదు. అప్పటి ఎన్నికల్లో ఆమె తన సిట్టింగ్ స్థానం అయిన నిజామాబాద్ పార్లమెంటు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత బంజారాహిల్స్లోని నంది నగర్లో సొంత ఇంటిని నిర్మించుకున్నారు కవిత. అయితే ఆ ఇంట్లోకి వెళ్లిన నాటి నుంచి ఆమెకు సరిగ్గా కలిసి రాలేదని ప్రచారం జరుగుతుంది. దాదాపు రెండు సంవత్సరాల పాటు దగ్గరుండి ఎంతో ఇష్టంగా కట్టించుకుని ఇంట్లోకి గృహప్రవేశం చేసిన కవితకు.. ఆ తర్వాత నుంచి ఇబ్బందులు మొదలయ్యాయని ఆమె అనుచరులు చెబుతూ ఉంటారు. ఆ ఇంట్లోకి వచ్చిన నాటి నుంచి ఈడి కేసులు, సిబిఐ కేసులతో ఆమె సతమతమైంది. నందినగర్లోని తన ఇంట్లో ఉన్న సమయంలోనే ఈడి అధికారులు ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. ఆ తర్వాత దాదాపు ఆరు నెలపాటు జైలు జీవితం గడిపిన కవిత ..మళ్లీ అదే ఇంటికి వచ్చారు. జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో ఆమెకు స్థానం దక్కడం లేదని కొంత నిరాశకు గురై తన తండ్రికి లేఖ రాశారు కవిత. తర్వాత పార్టీని, కేటీఆర్ని, హరీష్ రావుని ఇన్ డైరెక్ట్గా విమర్శిస్తూ వస్తున్నారు.అయితే కవిత ఇంతలా విమర్శలు చేస్తున్నా%ౌ% బిఆర్ఎస్ అగ్ర నేతలతో పాటు అందరూ లైట్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కవిత ఓ సిద్ధాంతి సూచనల మేరకు వాస్తు మార్పులకు సిద్ధమయ్యారు. నెల క్రితమే తన ఇంటి పక్కనే ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యాలయంలో కూడా వాస్తు మార్పులు చేపట్టారు. ప్రధానంగా ఆమె ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి ముందు గోడను తొలగించారు. ఈ మధ్యకాలంలోనే పూజ కార్యక్రమాలు పూర్తి చేసి మొదలుపెట్టిన జాగృతి కార్యాలయం ఎంట్రెన్స్ కూడా పక్కకు మార్చారు. ఇక ప్రస్తుతం ఆమె నివాసం ఉంటున్న ఇంట్లోకి ప్రవేశించే ప్రధాన ద్వారాన్ని పక్కకు మార్చుతున్నారు. ఇప్పుడు వాయువ్య మూలలో ఉన్న ప్రధాన ద్వారాన్ని ఇంటి మధ్యలోకి మారుస్తున్నారు. పైన ఉన్న ఇల్లు సింహద్వారానికి ఎదురుగా.. ఈ ప్రధాన ద్వారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా తన ఇంట్లో నుంచి జాగృతి కార్యాలయంలోకి వెళ్లడానికి కూడా ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఆషాడ మాసం పూర్తయి%ౌ% శ్రావణమాసం వచ్చేలోపు ఈ వాస్తు మార్పులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు ఎమ్మెల్సీ కవిత.ఇప్పుడు తనకు మంచి జరగడం లేదని.. త్వరలో తనకు మంచి రోజులు రాబోతున్నాయని చెబుతున్నారు ఎమ్మెల్సీ కవిత. ఇంటి వాస్తు బాగా లేకపోవడం వల్లే ఇబ్బందుల పాలవుతుందని కవిత అనుచరులు కూడా అనుకుంటున్నారు. నిజంగా వాస్తు దోషమే కవితకు బ్యాడ్ డేస్ తీసుకొచ్చిందా.. తాజా మార్పులతో మళ్లీ ఆమె ట్రాక్లోకి వస్తారా..? లెట్స్ వెయిట్ అండ్ సీ.

# పదేళ్ల లో ఒక్క రేషన్ కార్డు రాలేదు

- ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు అందించారు
- పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుంది
- నాడు వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చింది.. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇస్తున్నాం
- గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళ్తే...కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైంది
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుంది
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు వెలుతురు జూలై 23:

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ని అధికారిక క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి పాల్గొన్న గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు మండల పరిధిలో ని లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను స్వయంగా అందచేసిన రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు మండల వ్యాప్తంగా 1828 నూతన రేషన్ కార్డులు మంజూరు.

**కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్....**

ఇళ్ల పట్టాల పంపిణీ నూతన రేషన్ కార్డు పంపిణీ ఇంటి(క్యాంపు కార్యాలయం) నుండే చేయడం సంతోషం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు రాలేదు కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు అందించారు

**పేదలకు అండగా ఉండడానికి ప్రతిక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది**

పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే టిఆర్ఎస్ ఓర్వలేక పోతుంది గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే వేలకు వేల రూపాయలు దళారుల చేతిలోకి వెళ్లాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైంది ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి నిబద్ధతతో పనిచేస్తుందినాడు వైయస్ హాయంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వచ్చాయి.. నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వస్తున్నాయి

**కాంగ్రెస్ పార్టీ నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుంది**

సంక్షేమ పథకాలు నిజమైన పేదవాళ్లకు వెళ్ళాలి...దళారుల చేతికి వెళ్లొద్దు నిబంధనల వల్ల చిన్న చిన్న కారణాలతో నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లులు రాలేదు వాటిని సడలించి నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది నేను ఎమ్మెల్సీ ఒకటే లక్ష్యంతో పనిచేస్తున్నాం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తే లేదు

**ఎమ్మెల్సీ నెలికంటి సత్యం కామెంట్స్...**

రేషన్ కార్డు అనేది పేదవాళ్లకు చాలా ముఖ్యమైనది గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ జరగలేదు కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు అందించేది గత ప్రభుత్వం గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలన్నీ కూడా ఉప ఎన్నికలతో ముడిపెట్టేది సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా



లబ్ధిదారులకు అందేలా చూడాలనే అభిప్రాయంతో శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు ఉన్నారు కులాల కతీతంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు ఇద్దరమ్మా ఇరుల విషయంలో చాలామంది పేదలు ఇంకా ఎదురుచూస్తున్నారు ప్రభుత్వం ముందుకొచ్చి ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి నిరుపేదల విషయంలో ఇందిరమ్మ ఇల్లుల నిబంధనలు సడలించాలి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం సంతోషమైన విషయం గతంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా లేదు కానీ రాజ్ గోపాల్ రెడ్డి నాయకత్వంలో బెల్ట్ షాపులన్నీ నిర్మూలించడం గొప్ప విషయం అందరూ సహకరిస్తే కచ్చితంగా ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

# కలెక్టర్ గారు మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకోండి

- సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుంది
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు వెలుతురు జూలై 23:

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండల కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గట్టుప్పల్ మండల పరిధిలో ని లబ్ధిదారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గార్లతో కలిసి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను అందచేసిన రాజ్ గోపాల్ రెడ్డి గట్టుప్పల్ మండల వ్యాప్తంగా 744 నూతన రేషన్ కార్డులు మంజూరు. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్..... గట్టుప్పల్ మండలం కావాలని ఎన్నో సంవత్సరాలుగా డిమాండ్ ఉండేది గట్టుప్పల్ మండలం కోసం ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కుటుంబానికి నాలుగు లక్షల ఆర్థిక సాయం చేశా అన్ని మండలాలు ఏర్పాటు చేసి గట్టుపల్ మండలం ఏర్పాటు చేయలేదు గత ప్రభుత్వం నా రాజీనామా తో గట్టుప్పల్ మండలం చండూరు డివిజన్ ఏర్పాటు అయింది రాజధాని హైదరాబాద్ కు





దగ్గరగా ఉన్న ఎన్నో ఏళ్లుగా వెనుకబాటుతనానికి గురైంది మునుగోడు నియోజకవర్గం మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాటి గారికి సూచన కొత్త మండలంగా ఏర్పడ్డ గట్టుప్పల్ లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు లేవు, సరైన రోడ్లు లేవు కలెక్టర్ గారు సమయం ఇవ్వండి మా మునుగోడు నియోజకవర్గ సమస్యల పైన ఒకరోజు చర్చిస్తాం ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలు సడలించి పేదలకు న్యాయం చేయాలి బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా రాలేదు సోనియాగాంధీ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుంది చేనేత కార్మిక సోదరులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది గట్టుపల్ మండలంలో చేనేత కార్మిక కుటుంబ సభ్యునిగా ఉండి అందరిని కాపాడుకుంటా తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇది పేదోల పార్టీ మీకోసం ఉచిత బస్సు ప్రయాణం తీసుకొచ్చాం, పేదలకు 200 యూనిట్లు ఫ్రీ గా ఇస్తున్నాం, సన్న బియ్యం ఇస్తున్నాం, రేషన్ కార్డులు ఇస్తున్నాం



# దోచేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ లు

నిజామాబాద్, జూలై23( వెలుతురు):

మాన్యులనే అస్త్రంగా చేసుకొని కొందరు, కొన్ని ప్రైవేటు ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నారు. గ్రామాల్లోకి వచ్చి రుణాలు ఇస్తామంటూ తిరుగుతున్నారు. పెంకు టిల్లు, రేకుల షెడ్డు ఉన్నా రుణాలు ఇస్తామం టూ నమ్మ బలుకుతున్నారు. రుణాలు తీసుకున్న తర్వాత పిడిస్తున్నారు. సక్రమంగా నెలసరి కిస్తీలు చెల్లించని వారి పై బెదిరింపు లకు పాల్పడుతున్నారు.పెంకుటిల్లు మీద సుమారు 3 నుంచి 4 లక్షల వరకు, రేకుల ఇంటికి 3 లక్షలు, స్లాబ్ ఉన్న ఇంటికి 8 లక్షల వరకు రుణాలు ఇస్తామంటూ గృహ లపై రుణాలు ఇచ్చే వారు తిరుగుతున్నారు. రుణాలు తీసుకునేంత వరకూ సులభమైన పద్ధతి అంటూ అక్కడే లాగిన్ పూర్తి చేసి ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారు. అయితే నెలనెలా తిరిగి చెల్లించే కిస్తీ డబ్బుల సమయంలో చెల్లించాల్సిన దాని కంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు.రుణం పొందే వరకు మాయ మాటలతో మభ్యపెడుతున్నారు. ఒకసారి రుణం మంజూరు అయిందంటే తిరిగి నెల నెలా చెల్లించాల్సిన డబ్బులకు రెండింతలు వసూలు చేస్తున్నారు. అయితే ఒక నెల కిస్తీ చెల్లించకపోయినా ససేమీరా అంటూ మొండిగా ఇళ్లలోకి చొరబడినంత పని చేస్తున్నారు. రుణం ఇచ్చే సమయంలో తక్కువ వడ్డీనే అంటూ చెప్పి రుణం పొందిన తరువాత ఎక్కువ మొత్తంలో వడ్డీ వసూలు చేస్తూ సామాన్య, మద్యతరగతి వారి రక్తాన్ని పిండేసిన విధంగా వ్యవహరి స్తున్నారు. దీంతో సామాన్యులు మధ్య తరగతి ప్రజలు ప్రాణాలు కోల్పోతు న్నారు.పరువు పోతుందని ఫైనాన్స్ వేధింపుల వల్ల ప్రాణా లు కోల్పోతున్న సంఘటనలు కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. అయినా ఫైనాన్స్ వల్ల ఆగడాలు ఆగలేకపోతున్నాయి. అరికట్టాల్సిన పోలీసులు ప్రేక్షక



పాత్ర వహిస్తున్నారు. దీంతో ఫైనాన్స్ వారు రెచ్చిపోతున్నారు. నెల నెల మామూలు ఇచ్చి ఆగడాలు సాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.కామారెడ్డి జిల్లా కేంద్రం లో అనేకమైన ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు నెలకొల్పారు. పేదొళ్ల డబ్బుల అవసరాన్ని ఆసరగా చేసుకొని వారి జీవితాలతో చలగాటం ఆడుతున్నారని పలువురు బాదితులు పేర్కొంటున్నారు. కామారెడ్డి చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నాయి. దీంతో ఎక్కడ అప్పు పుట్టే పరిస్థితి లేకపోవడంతో సామాన్య, మద్యతరగతి కుటుంబాలు ప్రైవేటు సంస్థలను ఆశ్రయిస్తున్నారు.ఇదే అదునుగా భావించి సదరు బాదితుల నుంచి పెద్ద మొత్తంలో వడ్డీని వసూలు చేసేలా పంజా విసురుతున్నారు. ఒక్క నెల చెల్లించకపోయినా బెదిరింపులకు గురి చేస్తున్నారు. అలాగే ఇంటి తాళాలు వేసి జప్తు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అయితే రుణం ఇచ్చే సమయంలో ఇవేమి చెప్పకుండా సంతకాలు పెట్టించుకుంటు న్నారు.ఆ తరువాత మా వద్ద అన్నీ లీగల్ గా ఉన్నాయని మీరు ఎక్కడికి వెళ్లినా మమ్ములను ఎవరూ ఏమి చేయలేరంటూ మాట్లాడుతున్నారని వాపోతున్నారు. అలాగే కొందరి ఇంటి మీద తీసుకున్న రుణాలకు సంబందించి ఒకటి, రెండు నెలలు కిస్తీ డబ్బులు చెల్లించకపోతే ఆ ఇంటిపై రంగు పూసి తమ ఆధీనంలో ఉందని రాస్తున్నారని పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే అవసర మైతే ఇంటి నుంచి గెంటేసి ఇల్లును జప్తు చేసుకునే హక్కు మాకు ఉందంటూ బెదరిం పులకు దిగడంతో లబ్దిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ఎంతో మానసిక ఆవేదనకు గురవుతున్నారు. అయితే ప్రైవేటు ఫైనాన్సు వ్యాపారులు ముక్కు పిండి మరీ వడ్డీ రూపంలో రెండింతలు వసూలు చేస్తున్నారని పలువురు బాదితులు తమ గోడును వెలిబుచ్చుతున్నారు. ఇటువంటి ప్రైవేటు ఫైనాన్సు లపై ప్రభుత్వం ప్రత్యేక నజర్ పెట్టాలని లేకుంటే పరిస్థితి ఆందోళనంగా మారే అవకాశం ఉంటుందని వాపోతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం.. రైతులు పంటలు సాగు చేసే కాలం, అలాగే కూలీ నాలి చేసుకునే సమయంలోనూ ఫైనాన్స్ వారు వదలడం లేదు. పంట డబ్బులు వచ్చిన తరువాత మొత్తం చెల్లించి క్లియర్ చేస్తామని చెప్పినా వినడం లేదంటూ వాపోతున్నారు. ఇదే కాకుండా ఫోన్లు చేస్తూ బెదిరింపులకు గురి చేయడంతో రుణం పొందిన వారు ఉలికిపడాల్సిన పరిస్థితి నెలకొంది.ఇవన్నీ చెప్పకుండా సామాన్య ప్రజలతో ముందుగానే అన్ని ఒప్పందాల పత్రాలపై సంతకాలు చేయించుకొని ఇటువంటి భయాందోళనలకు పాల్పడుతు న్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రైవేటు ఫైనాన్సు లను కట్టడి చేయాలని లేకుంటే మద్యతరగతి, సామాన్య ప్రజలు గోస పడక తప్పదని పేర్కొంటు న్నారు.

# మల్లారెడ్డి అదిరిపోయే స్కెచ్




**హైదరాబాద్, జులై 23( వెలుతురు):**
తెలంగాణ పాలిటిక్స్ లో మల్లారెడ్డి ప్రత్యేక స్టయిల్. విద్యాసంస్థల అధిపతిగా ఆయన కోట్లు సంపాదించినా లభించని తృప్తి రాజకీయాల్లో కేవలం పదేళ్లలోనే రుచి చూశారు. పాల వ్యాపారం నుంచి ప్రారంభమైన మల్లారెడ్డి జీవితం కోటీశ్వరుడిగా మారడానికి విద్యాసంస్థలే కారణం. ఒక్కొక్క మెట్టు పేర్చుకుంటూ మల్లారెడ్డి రాజకీయాల్లోనూ అడుగులు వేస్తున్నారు. 2014 ఎన్నికల్లో రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యుడిగా మల్కాజ్ గిరి నుంచి పోటీ చేసి విజయం సాధించిన మల్లారెడ్డి తర్వాత రూటు మార్చి బీఆర్ఎస్ లో చేరారు. తర్వాత 2018 ఎన్నికల్లో శాసనసభ్యుడిగా గెలిచిన కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రి కూడా అయి ఆయన కలను నెరవేర్చుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. విద్యాసంస్థలు ఆక్రమిత స్థలంలో నిర్మించారని కొన్ని కూల్చివేతలు జరిగాయి. దీంతో బీఆర్ఎస్ లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలవడంతో ఆదాయపు పన్ను శాఖ దాడులు కూడా జరిగాయి. దీంతో మల్లారెడ్డి తొలినాళ్లలో మాస్ మల్లన్నగా ఉన్నా.. తర్వాత కొంత నెమ్మదించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మంచిగా ఉంటూ తన వ్యాపారాలను, విద్యాసంస్థలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సవాళ్లు చేసిన మల్లన్న తర్వాత చల్లబడి ఇప్పుడు తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. అసలు రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానంటూ మదనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి మల్లన్న రాజకీయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కొనడానికి పెద్ద స్కెచ్ వేసినట్లు తెలిసింది. తాను బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా ఉన్నాడు. తన అల్లుడు మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నాడు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే తన కోడలిని బీజేపీలోకి పంపేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కనిపించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.కేంద్ర మంత్రి బండి సంజయ్ తో భేటీ వెనక మతలబు ఏంటన్న చర్చ జరుగుతుంది. బీజేపీలో ఉంటే కొంత సేఫ్ అని భావించి ప్రీతిరెడ్డిని బీజేపీలో చేర్పించే ప్రయత్నించేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినపడుతుంది. ఆదాయపు పన్ను దాడుల నుంచి కాకుండా తన విద్యా సంస్థలను కాపాడుకోవడానికే కోడలిని బీజేపీలోకి పంపే ప్రయత్నాన్ని మల్లన్న చేస్తున్నారన్న టాక్ వినపడుతుంది. కొన్ని ఫ్లెక్సీలు కూడా ఇందుకు కారణమవుతున్నాయి. మరొక వాదన కూడా వినపడుతుంది. బండి సంజయ్ కు, ఈటల రాజేందర్ కు పొసగకపోతుండటంతో మల్కాజ్ గిరి పార్లమెంటు నుంచి వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేయడానికి మల్లారెడ్డి ఇలా ప్లాన్ చేశారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. సొంత పార్టీలో ఉన్న తమ ప్రత్యర్థికి చెక్ పెట్టడానికి అన్ని రకాల వ్యూహాలు పన్నుతారు. బండి సంజయ్ కూడా అదే దారిలో స్నేహారెడ్డితో భేటీ అయ్యారని కూడా అంటున్నారు. అయితే బండి సంజయ్ తో భేటీ మర్యాదపూర్వకమేనని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# ఇంటినెంబర్లతో రిజిస్ట్రేషన్స్..



**కరీంనగర్, జులై 23( వెలుతురు):**
కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో ఆస్తుల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించింది. అక్రమ రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి, పారదర్శకతను పెంచడానికి ఇంటి కొలతలు, విస్తీర్ణం, ఎన్వోసీ వంటి నిబంధనలు తప్పనిసరి చేశారు. ఈ నిర్ణయంతో గ్రామాల్లో క్రయవిక్రయదారులకు ఊరట లభించింది. అయితే, పురపాలికలు, నగరపాలికల్లో, ముఖ్యంగా కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండితో పాటు కొత్తపల్లి, రేకుర్తిలోని 200 సర్వే నంబర్లలో ఇంకా రిజిస్ట్రేషన్లపై స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తర్వులు ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతోపాటు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లకు చేరాయి. ఇళ్ల క్రయవిక్రయాలు జరిపే క్రమంలో రిజిస్ట్రేషన్ల సమయంలో విధిగా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విక్రయించే ఇంటిని పరిశీలించి, ఇంటి విస్తీర్ణం కొలతలు, నాలుగు వైపులా ఉన్న వారి వివరాలు, స్లాబ్ ఏరియాతోపాటు సంబంధిత డాక్యుమెంట్లతో కూడిన ఎన్వోసీ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ చర్యలు అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేసి, పారదర్శకతను పెంచేందుకు ఉద్దేశించినవి అన్నారు.కాగా, గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిన అధికారులు, పురపాలికలు, నగరపాలికల్లో మాత్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కరీంనగర్ నగరపాలిక, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి పురపాలికల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తపల్లి, రేకుర్తిలోని దాదాపు 200 సర్వే నంబర్లలో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికీ నిషేధంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆస్తులను క్రయవిక్రయాలు చేసుకోలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో తీసుకున్న సానుకూల నిర్ణయం పురపాలికలు, నగరపాలికలకు కూడా వర్తింపజేయాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు అటవీ శాఖ అనుమతులు లభించకపోవడంతో ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సారంగాపూర్, రాయికల్ మండలాల్లో అత్యధిక అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అడవుల మధ్య నుంచే పలు రహదారులు వెళ్తాయి. గతంలో ప్రభుత్వం ఈ గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టినా, అటవీ ప్రాంతంలో అనుమతులు లేకపోవడంతో పనులు నిలిపివేశారు. కొంతకాలంగా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపుతున్నప్పటికీ, ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడం లేదు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు త్వరగా అనుమతులు మంజూరు చేసి, నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

# ఏఐ హబ్‌గా భారత్....




**బెంగళూరు, జులై 23( వెలుతురు):**
ఈ ప్రపంచంలో ఎక్కడైనా సరే ఉత్పత్తికి తగ్గట్టుగా డిమాండ్ ఉంటేనే ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి అధికంగా ఉండే డిమాండ్ తక్కువగా ఉంటే ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. అలాగే డిమాండ్ అధికంగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉంటే అప్పుడు కూడా ఉపాధి అవకాశాలు ప్రభావితమవుతాయి.. అందువల్లే ఉత్పత్తికి, డిమాండుకు వ్యత్యాసం ఉండకూడదని.. ఇవి రెండు సమాంతరంగా సాగిపోవాలని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. దీనినే ఆర్థిక శాస్త్ర పరిభాషలో క్షిణోపాంత సూత్రం అని పిలుస్తుంటారు. నేటి కాలంలో ఈ సిద్ధాంతాన్ని అనేక దేశాలు పాటిస్తుంటాయి.. కాకపోతే గడిచిన కొంతకాలంగా అన్ని దేశాలు అడ్డగోలు విధానాలను పాటిస్తున్న నేపథ్యంలో డిమాండ్ సప్లై అనే సిద్ధాంతం తడబాటుకు గురవుతోంది. అందువల్లే అన్ని దేశాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయి.ప్రస్తుతం ప్రపంచం కృత్రిమ మేధ వెంట పరుగులు తీస్తోంది. ఓపెన్ ఏఐ అనే కంపెనీ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అధిక్రమ క్రమంగా అన్ని రంగాలలో విస్తరించడం మొదలు పెట్టింది. ప్రస్తుతం ఓపెన్ ఏఐ, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్, ట్విట్టర్ వంటి టాప్ ఐటి కంపెనీలు కృత్రిమ మేధ లో సరికొత్త ప్రయోగాలు చేస్తున్నాయి. ఇవి ఎన్ని రకాలుగా ప్రయోగాలు చేసినప్పటికీ వినియోగం అనేది అంతిమంగా ఉండాలి. వినియోగం అనేది సరైన స్థాయిలో లేనప్పుడు కంపెనీలు తయారు చేసిన సాంకేతిక పరిజ్ఞానానికి అర్థం లేదు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించకపోతే మనుషులు వెనుకబడిపోతారు. ఈ విషయాన్ని గుర్తించి కేంద్రం సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేసింది. బహుశా ప్రపంచంలో ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించలేదు. కృత్రిమ మేధ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో.. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 10 లక్షల మంది సిటిజన్లకు కృత్రిమ మేధ ఎలా వాడాలో ఉచితంగా శిక్షణ ఇవ్వనుంది. ఇదే విషయాన్ని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.. ఈ ప్రకారం వచ్చే కొద్ది రోజుల్లో కృత్రిమ మేధ మార్కెట్లో భారత్ మొదటి స్థానాన్ని ఆక్రమించే అవకాశం ఉంది.కృత్రిమ మేధ లో భారతదేశానికి చెందిన కంపెనీలు కూడా పనిచేస్తున్నాయి.. దిగ్గజ సంస్థలు చేయలేని అద్భుతాలను చేసి చూపిస్తున్నాయి.. ఇప్పటికే వాట్సాప్ లో మన దేశం లో భాషలను మొత్తం అనుసంధానం చేసే విధంగా పుచ్ ఏఐని అర్జిత్ జైన్ అనే వ్యక్తి ప్రవేశపెట్టాడు.. అరవింద్ శ్రీనివాస్ అనే వ్యక్తి ప్రీ ప్లెక్సిటీ అనే ఏఐ టెక్నాలజీని రూపొందించాడు. ఇవన్నీ కూడా దిగ్గజ సంస్థల టెక్నాలజీని మించిపోయాయి. ఒక రకంగా ఐ, గూగుల్ ప్లే స్టోర్ లో టాప్ స్థానంలో ఉన్నాయి. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మీద ఇప్పుడే ప్రారంభ ప్రయోగాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇందులో భారత ఐటీ నిపుణులు అత్యంత కీలకంగా పనిచేస్తున్నారు. టాప్ కంపెనీలలో పనిచేస్తున్న నిపుణులు మొత్తం భారతదేశానికి చెందినవారే. వారంతా వేలకోట్ల ప్యాకేజీ ఆదుకుంటున్నారు.. అయితే త్వరలో భారత నిపుణులు కంపెనీలు ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఈ కంపెనీలు గనుక ఏర్పాటు అయితే.. కృత్రిమ మేధ లో సమూల మార్పులు వచ్చే అవకాశం ఉంది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్ గా ఉంది కాబట్టి .. కృత్రిమ మేధకు జనాలను అలవాటు చేయిస్తే.. ఆ కంపెనీలకు తిరుగు ఉండదు.ఉదాహరణకు డిజిటల్ చెల్లింపులను తీసుకుంటే.. ప్రపంచంలో అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేస్తున్న దేశంగా భారత్ నిలిచింది.. జూన్ నెలలో 24.3 లక్షల కోట్ల నగదు లావాదేవీలు జరిగాయి. దీన్ని బట్టి భారత్ డిజిటల్ చెల్లింపుల్లో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇక్కడ జనానికి కృత్రిమ మేధను వాడే అలవాటు చేయిస్తే భారత్ నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుంది. దాంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి . దానికి అనుబంధంగా మరిన్ని కంపెనీలు వస్తాయి. అప్పుడు దేశ జిడిపి పెరుగుతుంది.. ఇతర వ్యాపారాలు కూడా ముమ్మరం అవుతాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర మందిని అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

# ఈటెల వర్సెస్ బండి లైట్ తీసుకున్న అధిష్టానం



**హైదరాబాద్, జులై 23( వెలుతురు):**
తెలంగాణ బీజేపీ లో ఇద్దరు నేతల మధ్య పోరు పార్టీలో ప్రకంపనాలు సృష్టిస్తున్నాయి. కానీ ఈ విషయంలో ఇప్పటికీ పార్టీలో పెద్దలు మాత్రం మౌనం వహిస్తున్నారు. అందుకు కారణాలు ఏమీ ఉంటాయోనని రాజకీయ విశ్లేషకులు తర్జన భర్జన పడుతున్నారు.భారతీయ జనతా పార్టీ కి ఒక స్పష్టమైన వ్యూహం ఉంటుంది. బలమైన అధిష్టానం, కోర్ కమిటీ ఆ పార్టీని ముందుకు నడిపిస్తుంది. అధిష్టానం ఏ విధమైన నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉండే కట్టప్పలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ అధిష్టానానికి తలొగ్గి నడిచే వారికి, వారి సూచనలు పాటిస్తూ, వారు అనుసరించే వ్యూహంలో భాగంగా తీసుకునే కఠినమైన నిర్ణయాలకు అనుగుణంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అలాంటి వారికి ఏ సందర్భంలో ఏ అవకాశం, పదవి ఇవ్వాలని నిర్ణయాలు ఉంటాయి. అవి అర్థం చేసుకొని పార్టీలో నిలదొక్కుకుని నడిచే వారికి మాత్రం సమయం, సందర్భం బట్టి అవకాశం కల్పిస్తారు. వాటిని చక్కగా ఉపయోగించుకునే వారు ఆ పార్టీలో ఉన్నత స్థానానికి ఎదుగుతారనేది నిర్వివాదాంశం.ఒక సామాన్య కార్యకర్త ఏబీవీపీలో పనిచేసి కరీంనగర్ కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ను అధిష్టానం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వడం, పరాజయం పాలైన ఆయనకు వెంటనే ఎంపీ గా మరో అవకాశం కల్పించి గెలిపించుకున్నారు. 2023 ఎన్నికలకు ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించలేదు. కనీసం ఆ నిర్ణయంపై పల్లెత్తు మాట కూడా మాట్లాడలేదు. అదే ఆయన్ను ఆ ఎన్నికలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడినా, రెండోసారి ఎంపీ గా పోటీ చేసి గెలిచిన తరువాత కేంద్ర మంత్రిగా నియమించింది. పార్టీ ఒక కార్యకర్తను నాయకునిగా ఎలా తీర్చిదిద్దుతుందో బండి రాజకీయ ప్రస్తానం చూస్తే అవగతమౌతుంది.ఏడుసార్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా హుజులారాబాద్ నుంచి ఎన్నికైన ఈటల తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు కుడిభుజంగా నడిచి పార్టీని ఆదుకున్న నాయకుడిగా పేరుతెచ్చుకున్నారు. 2014 లో మొదటిసారి రాష్ట్ర కేబినెట్ లో నెంబర్ 2 స్థానంలో ఉన్న ఆయన్ను రెండోసారి ఎన్నికల అనంతరం పొమ్మనలేక పొగపెట్టారు. ముక్కుసూటిగా వ్యవహరించే ఈటల పార్టీలో జరిగే పరిణామాలపై స్పష్టంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేయడం ఒక వర్గానికి కంటగింపయ్యారు. కేటీఆర్ ను సీఎం చేయాలనే విషయంలో ఈటల ఒక టీవీ చానెల్ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని కుండ బద్దలు కొట్టేశాడు. అదే ఆయనను పార్టీ నుంచి పంపించేందుకు కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కానీ పార్టీ నుంచి బయటికొచ్చిన ఆయన కాంగ్రెస్ లో చేరుతాడని ఊహించారు. కమ్యూనిస్టు భావజాలం గల ఈటల బీజేపీ లో చేరడం, ఆ పార్టీలో ఆశ్చర్యానికి గురిచేశాయి. తదుపరి జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించి తన సత్తా చాటుకున్నాడు. ఆ సమయంలో తన వెంట నడిచే అనుచరగణం పూర్తిగా బీజేపీలో చేరడంతో హుజురాబాద్ పరిధిలోని మండలాల్లో బీజేపీకి బలమైన నాయకత్వంతో ముందుకు నడిచింది. కానీ అక్కడ ఇదివరకే పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులకు, ఈటల తో చేరిన నాయకులకు మధ్య మాత్రం సయోధ్య కొరవడింది. దాని ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యక్షంగా పడింది. రెండు ప్రాంతాల్లో పోటీ చేసి ఓడిన ఈటల తన ఓటమికి కారణాలను తెలుసుకునే సమయంలోనే మల్కాజ్ గిరి ఎన్నికలలో ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. కానీ తన రాజకీయ ప్రస్థానానికి వేదికగా నిలిచిన హుజురాబాద్ లో అనుచరులు ఎదుర్కొంటున్న సమస్యలు వారు నేరుగా వచ్చి తెలిపేవరకు తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. పార్టీ వ్యవహారాల్లో తలమునకలై ఉన్న సమయంలో సొంత నియోజకవర్గంలో విపరీత పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ముందున్న ఈటల ను కాదని రాంచందర్ రావు ను ఎంపిక చేయడం వెనుక కథ ఏదైనా కుట్ర కోణం దాగుందని భావించారు. ఒకవైపు సొంత నియోజకవర్గంలో తనకు వ్యతిరేకంగా ఒక ప్రచారం జరగడం, మరోవైపు తాను అనుకున్న స్థాయిలో పార్టీ గుర్తించినట్లు ఈటల భావించడంతోనే పరోక్షంగా ఒక నాయకుడిని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. ఆ మాటలు కేంద్ర మంత్రి బండిని ఉద్దేశించి అన్నారని జరిగిన ప్రచారంతో, ఈ విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని బండి తన అనుచర గణానికి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో ఈటల ఆ స్థాయిలో వ్యాఖ్యలు చేయడంపై కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వ్యవహారాలను బహిరంగంగా ప్రస్తావించడం బీజేపీ సీరియస్ గా తీసుకుంటుంది. పార్టీలో ఎన్ని వర్గాలున్నా, బయటికి మాత్రం అందరూ సమష్టి గా ముందుకు వెళ్లాలని, ఏ మనస్పర్ధలు ఉన్నా అంతర్గతంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలని పార్టీ సూచిస్తుంది. అయితే వీరిద్దరి ఎపిసోడ్ ను పార్టీ ఏవిధంగా చూస్తుందో, వారు నిర్ణయం తరువాతే తెలుస్తోంది.

# ఫ్రీ బస్సులకు చకచకా ఏర్పాట్లు



**అమరావతి, జులై 23( వెలుతురు):**
ఎన్నికల హామీలపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వ. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న క్రమంలో సంక్షేమ పథకాలపై ఫుల్ ఫోకస్ చేసింది. ఇప్పటికే తల్లికి వందనం పథకం అమలు చేసింది. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేసింది. మరోవైపు తల్లికి వందనం రెండో విడత నిధులు కూడా జమ చేసింది. ఒకటో తరగతి ప్రవేశాలు పొందిన విద్యార్థులతో పాటు ఇంటర్లో చేరిన వారికి సైతం నిధులు జమ చేసింది. అంతటితో ఆగకుండా వివిధ సాంకేతిక కారణాలతో ఈ పథకం నిలిచిపోయిన వారికి సైతం తప్పులు సరిచేసి అందించింది కూటమి ప్రభుత్వం. ఇదే స్ఫూర్తితో అన్నదాత సుఖీభవ పథకానికి సైతం అన్ని ఏర్పాట్లు చేసింది. మరోవైపు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి సంబంధించి పథకానికి కూడా కసరత్తు ప్రారంభించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తాజాగా ప్రకటించింది. ఈరోజు ఈ పథకానికి సంబంధించి సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష జరిపారు. ఈ పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలోఉచిత ప్రయాణ పథకం ప్రారంభం కానుంది. అయితే ఈ పథకానికి సంబంధించి మహిళలకు జీరో పేరో టికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఎక్కడ నుంచి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు? ఉచిత ప్రయాణంతో వారికి డబ్బులు ఎంత ఆదా అయ్యాయి? 100% ప్రభుత్వం ఇస్తున్న రాయితీ వంటి వివరాలు ఆ టిక్కెట్లు ఉండాలని స్పష్టంగా చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. అంటే ఆర్టీసీలోప్రయాణించే ప్రతి మహిళకు జీరో ఫెయిర్ టికెట్ ఇవ్వడం ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి, దాని ద్వారా ఎలా ప్రయోజనం చేకూరుతుంది అనేది వారికి స్పష్టమయ్యే అవకాశం ఉంది.కేవలం ఆధార్ కార్డుచూపిస్తే ఉచిత ప్రయాణం కల్పిస్తే మహిళలకు ప్రభుత్వం ఉదారత అర్థమయ్యే అవకాశం లేదు. అందుకే వారికి ఇచ్చే జీరో ఫేర్ టిక్కెట్ పై అన్ని వివరాలు పొందుపరచాలని నిర్ణయించారు. ఎందుకు సంబంధించి ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించాలని ఆదేశించారు సీఎం చంద్రబాబు. ఈరోజు సచివాలయంలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం పై అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వం పై ఎంత భారం పడనుంది? ఎంతమంది మహిళలు ప్రయాణించే అవకాశం ఉంది? అదనంగా ఎన్ని బస్సులు అవసరం అవుతాయి? అన్న విషయాలపై అధికారులతో చర్చించారు. హామీఇచ్చిన మాదిరిగానే ఆగస్టు 15 నుంచి సమర్థవంతంగా ఈ పథకాన్ని అమలు చేస్తామని సీఎం చంద్రబాబు.అయితే మహిళలకు ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీ పై పెను ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది ఏపీఎస్ఆర్టీసీ. అందుకే ఇతర ఆదాయ మార్గాలు పెంపొందించుకోవడం, నిర్వహణ వ్యయం తగ్గించుకోవడం వంటి వాటిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఎందుకుగాను ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని ప్రస్తావించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తానికైతే ఆగస్టు 15 నుంచి ఏపీలో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నమాట

# హాట్‌కేకుల్లా అమ్ముడైన హరిహర వీరమల్లు టిక్కెట్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన పిరియాడికల్ యాక్షన్ చిత్రం హరిహర వీరమల్లు మరికొన్ని గంటల్లో థియేటర్స్ లో అడుగుపెడుతోంది. ఈ సినిమా అడ్వాన్స్ సేల్స్‌లో దూసుకెళ్తోంది.. నైజాం ఏరియాలో నేటి నుండి అన్ని షోస్ కు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హౌస్ ఫుల్స్ తో దూసుకెళ్తోంది. ఇక ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో రాత్రి 9.30 గంటలకు ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఏపీలో ఇప్పటికి బుకింగ్స్ ఓపెన్ చేయగా సోల్డ్ అవుట్ అయ్యాయి. కానీ నైజాం లో పంపిణీదారులకు, ఎగ్జిబిటర్స్ కు మధ్య చిన్న తకరారు నడుస్తోంది. దాంతో ప్రీమియర్స్ బుకింగ్స్ ఓపెన్ చేయలేదు. అయితే ఇప్పుడు ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడింది. హైదరాబాద్ లోని సింగిల్ స్క్రీన్స్‌కు సంబందించి బుకింగ్స్ ఓపెన్ చేసారు. కానీ ఇలా ఓపెన్ చేయడం అలా నిమిషాలలోనే టికెట్స్ బుక్ అవడం జరిగాయి. ఒక రకంగా చెప్పాలంటే పవర్ స్టార్ సినిమా అందరి కంటే ముందే చూసేయాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టికెట్స్ హాట్ కేకుల్లా బుక్ అవుతున్నాయి. ఇప్పటివరకు కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ లోనే వరల్డ్ వైడ్ గా రూ. 29.5 కోట్లు- రాబట్టింది. ఇందులో కేవలం పాన్ ఇండియా వారీగా 4,388 షోస్ కు గాను రూ. 18.11 కోట్లతో 40.04శాతం ఆక్యుపెన్సీ రాబట్టింది.





# హరిహర వీరమల్లు కథపై అప్పుడే అంచనాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వెండితెర ఆగమనానికి మరెంతో టైమ్ లేదు. హరిహర వీరమల్లు ప్రీమియర్స్ తో రిలీజ్ కాబోతోంది. అందుకు సంబంధించి బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే అసలు ఈ సినిమా ఇండస్ట్రీ ఇన్ సైడ్ టాక్ ఏంటి ఎలా ఉందని ఈలోగానే కొందరు ఆరాలు స్టార్ట్ చేసారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం హరిహర వీరమల్లు టాక్ ఎలా ఉందంటే.. క్రిష్ జాగర్లమూడి రాసిన ఈ సినిమా కథ చాలా బాగుందట. కోహినూర్ డైమండ్ చుట్టూ తిరిగే ఈ కథను క్రిష్ అలాగే ఏ ఎం జ్యోతికృష్ణ అద్భుతంగా తెరకెక్కించారట. పవర్ స్టార్ ఎంట్రీ సీన్ చాలా బాగుంటుందని ఫ్యాన్స్ కు ట్రీట్ ఇస్తుందని టాక్. అయితే సినిమాలో ఎక్కువ క్యారెక్టర్స్ ఉండడం వలన పాత్రల పరిచయానికి కాస్త ఎక్కువ -టైమ్ తీసుకున్నారని అక్కడ కాస్త స్లో అవుతుందని, యాక్షన్ ఎపిసోడ్స్ సూపర్ గా ఉంటయట. ఇక ఇంటర్వెల్ ఎపిసోడ్ భారీగా ఉంటుందని తెలుస్తోంది. ప్రతి బ్లాక్ ఫ్యాన్స్ కు గూస్ బమ్స్ ఇస్తుందట. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈజ్ తో చాలా బాగా చేసాడని, ఎలివేషన్స్ కూడా ఎక్కువగా ఉన్నాయి. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న ఫ్యాన్స్ కు పవర్ స్టార్ ప్యూర్ ఫ్యాన్స్ స్టఫ్ ఇవ్వబోతున్నాడని సమాచారం అందుతోంది. మరి హరహర ఎలా ఉండబోతున్నాడు అనేది మరికొన్ని గంటల్లో పూర్తి క్లారిటీ వస్తుంది.

# పవన్ స్వాగ్ అంటే ఇష్టం : నారా లోకేశ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు జోరు చూస్తుంటే గత సినిమాల తాలూకు రికార్డులు బద్దలు కొట్టేలా ఉన్నాడు. మొదటి రోజు ఓపెనింగ్స్ ఊహించిన దానికి మించి ఉండేలా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసిన హరిహర వీరమల్లు హంగామా కనిపిస్తోంది. పవర్ స్టార్‌ను ఎప్పుడెప్పుడు స్క్రీన్ మీదా చూస్తామా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. మరికొన్ని గంటల్లో హరిహరుడు వీరతాండవం చేయబోతున్నాడు. కాగా హరిహర వీరమల్లుకు అటు- సినీ ప్రముఖులు.. ఇటు- రాజకీయ ప్రముఖులు తమ అబినందనలు తెలుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఐటి మినిస్టర్ నారా లోకేష్ హరిహర వీరమల్లుకు విషెష్ తెలియజేస్తూ 'మా పవన్ అన్న సినిమా హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా సినిమా నిర్మాణంలో పాలుపంచుకున్న చిత్ర బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ ఈ సినిమాను చూసేందుకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, ఆయన స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన వ్యక్తిగత ఖాతాలో టీ- ÷-వట్ చేసారు. నారా లోకేష్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నారా లోకేష్ కు కృతజ్ఞలు తెలుపుతూ కామెంట్స్ చేస్తున్నారు. నేడు ప్రీమియర్స్ తో విడుదల కానున్న హరిహర వీరమల్లు సినిమాను పవర్ స్టార్ తో కలిసి నారా లోకేష్ స్పెషల్ చూడబోతున్నట్టు- సమాచారం.




# షెడ్యూల్ ప్రకారమే మిరాయ్ విడుదల

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు- పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు- ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు- ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీ-జీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# ఛత్రపతి ప్రాజెక్టును రద్దు చేసుకున్నాం - అమిత్ రాయ్

మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు అమిత్ రాయ్ దర్శకత్వం వహించబోతున్నట్లు- బాలీవుడ్ మీడియాలో పలు కథనాలు వెల్లడయ్యాయి. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ రద్దయినట్లు దర్శకుడు అమిత్ రాయ్ ప్రకటించాడు. ఈ ప్రాజెక్ట్ నిలిచిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలను ఆయన వెల్లడించనప్పటికీ, బాలీవుడ్ పరిశ్రమపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ క్రూరమైందని విమర్శించారు. పరిశ్రమలో జరిగిన అనుభవం తనకు ఒక పాఠం నేర్పించిందని, అందుకే తన తదుపరి చిత్రాన్ని తానే నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నానని అమిత్ రాయ్ తెలిపారు.







# రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు - నిత్యామీనన్

బాష తో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి నిత్యా మేనన్,. ఇప్పుడు 'సార్ మేడమ్' చిత్రంతో మళ్లీ అభిమానుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా జూలై 25న విడుదల కాబోతున్న సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిత్య, ప్రేమ, సంబంధాల గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నిత్య మాట్లాడుతూ.. 'ఒకప్పటి నా ఆలోచనలతో పోలిస్తే, ఇప్పుడు ప్రేమకు నా జీవితంలో అంత ప్రాధాన్యం లేదు. ప్రేమకు, సోల్‌మేట్‌కు మనం అవసరమని, లేకపోతే జీవితం అసంపూర్ణమని అనుకునే రోజులు నాకు కూడా వచ్చాయి. అలాంటి వ్యక్తిని వెతికిన అనుభవం కూడా ఉంది. కానీ.. కాలక్రమేణా అర్థమైంది.. మన జీవితం ఒక్క వ్యక్తి మీద ఆధారపడి ఉండాల్సిన అవసరం లేదని. ఒక్కరే ఉండటం ఒక లోపం కాదు. రతన్ టాటా కూడా పెళ్లి చేసుకోలేదు కదా! జీవితంలో పెళ్లి జరగకపోయినా మరేదేం ఉండదు. కొన్నిసార్లు తోడు లేదు అనే బాధ కలుగుతుంది, కానీ నేను ఈ స్వేచ్ఛను ఆస్వాదిస్తున్నాను. జీవితంలో అనుభవించిన పాఠాల వల్లే నేను ఈ స్థితిలో ఉన్నాను. ఏదైనా జరిగిన అది మన మంచికే అనుకోవడం నేర్చుకున్నాను' అని అన్నారు. నిత్య మాటలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# 20 ఏళ్లకెరీర్‌లో ఎంతో నేర్చుకున్నా: రెజీనా

సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి గుర్తింపు తెచ్చుకున్నారు నటి రెజీనా. ఆమె పరిశ్రమకు వచ్చి 20 ఏళ్లు అయిన సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి మాట్లాడారు. 20 ఏళ్ల కెరీర్‌ను మైలురాయిగా ఎందుకు చూస్తారో అర్థమైందన్నారు. కానీ, తాను కొన్ని విషయాల్లో అగ్రస్థానంలో లేనన్నారు. కొన్నేళ్లుగా వరుసగా తెరపై కనిపించనప్పటికీ 20 ఏళ్లంటే చాలా పెద్ద విషయమని చెప్పారు. గతంలో ఓమారు సంవత్సరంలో నాకు పని చేయాలనిపించలేదు. యాక్టింగ్ మానేయాలనుకున్నాను. అంగీకరించిన ప్రాజెక్టులు పూర్తి చేశాను. 2018 నుంచి అవకాశాలు వరుస పెట్టాయి. ఒకేతరహా పాత్రల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను. టాలీవుడ్‌లోకి వెళ్లిన తొలినాళ్లలో ఉదయం 6 గంటలకే నాకు డైలాగులు తెచ్చి ఇచ్చేవారు. అప్పుడు నాకు తెలుగు రాదు. దీంతో ఎంతో కష్టపడాల్సి వచ్చింది. అన్ని డైలాగులు కంఠస్థం చేశాను. భావోద్వేగాలను అర్థం చేసుకున్నాను. లైన్ టూ లైన్ నేర్చుకోవడం ప్రాక్టీస్ చేశా. ఇప్పుడు తెలుగు బాగా మాట్లాడగలను. నాకు సినీ నేపథ్యం లేదు. ఇండస్ట్రీకి రావాలనుకున్నప్పుడు నటించి, ఇంటికి వచ్చేయడమే అని భావించాను. కానీ, కాలం గడిచేకొద్దీ పీఆర్‌లు, సోషల్ మీడియా ప్రాధాన్యం గురించి అర్థమైంది. నేను వీటికి చాలా రోజులు దూరంగా ఉన్నాను. నా నటనను చూసి అవకాశం ఇవ్వాలి కానీ, పబ్లిసిటీ చూసి కాదని అనుకున్నాను. కానీ, ఇప్పుడు సోషల్ మీడియా ద్వారానే నా పనిని ప్రేక్షకుల్లోకి తీసుకెళ్తున్నాను' అని చెప్పారు.



# లిక్కర్ కథ చాలా ఉంది...

**విజయవాడ, జూలై23 ( వెలుతురు):**



ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని కూటమి ప్రభుత్వం చెబుతోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం కొట్టి పారేస్తోంది. ఇది రాజకీయ ప్రేరేపిత కుట్ర కేసుగా అభివర్ణిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే మాత్రం తప్పనిసరిగా మద్యం కుంభకోణం జరిగి ఉంటుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. ఒకప్పటి వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రంగా సిట్టింగులు కూడా జరిగాయని.. అందులో తాను సైతం పాల్గొన్నానని.. తనకు మాత్రం సంబంధం లేదని ఆయన చెప్పుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. అదే సమయంలో ఈ కేసుకు సంబంధించి తొలి చార్జ్ షీట్ ను కోర్టుకు సమర్పించింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఒకటి కాదు రెండు కాదు మూడు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం ఇది అని తేల్చేసింది. త్వరలో అంతిమ లబ్ధిదారుడు ఎవరు అనేది తెలుస్తామని కూడా స్పష్టం చేసింది. 20 రోజుల్లో మరో చార్జిషీట్ దాఖలు చేస్తామని చెప్పింది.వాస్తవానికి 2019 ఎన్నికల్లో మద్య నిషేధం హామీ ఇచ్చారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి. నవరత్నాల్లో భాగంగా సంపూర్ణ మద్యపాన నిషేధానికి హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దశలవారీగా దుకాణాలను మూసివేస్తామని చెప్పి.. స్వయంగా ప్రభుత్వమే నడిపే విధంగా మద్యం పాలసీని అమాంతం మార్చారు. అక్కడే మద్యం కుంభకోణానికి బీజం పడింది. ఎక్కడో కేంద్రం సర్వీసులో ఉన్న అధికారిని తెచ్చి మద్యం పాలసీని తయారు చేసే బాధ్యతలు అప్పగించారు. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన రాజ్ కసిరెడ్డిని తెచ్చి సూత్రధారిగా మార్చారు. ఎంపీ మిధున్ రెడ్డి తెర వెనుక ఉండి నడిపించారు. మద్యం తయారీదారులతో పాటు డిస్టలరీలను తమ అదుపులోకి తెచ్చుకున్నారు. నాసిరకం మద్యం తయారీని ప్రోత్సహించారు. తద్వారా ప్రతీ సీసాకు కమీషన్ ఇంతా అని నిర్దేశించారు. అప్పటివరకు ఉన్న ప్రీమియం మద్యం బ్రాండ్లు కనిపించకుండా పోయాయి. చాలా రకాల కొత్త బ్రాండ్లు కనిపించాయి. దేశవ్యాప్తంగా వినిపించని బ్రాండ్లు సైతం ఏపీలో దర్శనం ఇవ్వడం విశేషం. షాపులు నడిపేది ప్రభుత్వం.. మద్యం కంపెనీలు వైసీపీ నేతలువి.. డిస్టలరీలు వారి కంట్రోల్ లోనే ఉండేవి.. కేవలం మద్యం పాలసీ మారింది. కానీ నడిపేది వైసిపి నేతలు. లబ్ధి పొందింది వారే. కానీ నాసిరకం మద్యంతో ప్రజారోగ్యానికి తీరని భంగం వాటిల్లింది. దాదాపు 30 వేల మందికి పైగా నాసిరకం మద్యానికి బలయ్యారని ఆరోపణలు కూడా బలంగా వినిపించాయి.అయితే మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారి రాజ్ కసిరెడ్డి కానీ ఆయన వెనుక ఉండి నడిపించింది అంతా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అని ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించింది. కల్తీ మద్యం ద్వారా సంపాదించిన సొమ్ముతో బంగారం వ్యాపారం, రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరపడం, విదేశాల్లో మైనింగ్ వంటివి చేశారని గుర్తించింది సిట్. మద్యం పాలసీలో కీలక పాత్ర పోషించారు అప్పటి బేవరేజస్ చైర్మన్ వాసుదేవ రెడ్డి. వాస్తవానికి ఆయన ఈ రాష్ట్రానికి చెందిన అధికారి కాదు. ఐఆర్ఎస్ అధికారిగా ఉండేవారు. ఆయనను డిప్యూటేషన్ పై తీసుకొచ్చి అస్మదీయ అధికారిగా మార్చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారిగా ఉన్న సత్య ప్రసాద్ ని కన్ఫర్డ్ ఐఏఎస్ గా పదోన్నతి కల్పిస్తామని ప్రలోభ పెట్టారు. వారిద్దరిని పావుగా మార్చుకొని దోపిడీకి పాల్పడింది మాత్రం మిధున్ రెడ్డి అని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేలినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారు ఎవరు అన్నది బహిరంగ రహస్యమే. కానీ ఈ బృందంలో ఎక్కువ లాభ పడింది మాత్రం పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ప్రతి నెలా 5 కోట్ల రూపాయల వరకు మిధున్ రెడ్డికి వాటాల రూపంలో వెళ్లేవని తెలుస్తోంది. ఆయన కుటుంబీకులు డైరెక్టర్లు గా ఉన్న పి ఎల్ ఆర్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఖాతాల్లో ఆ నగదును జమ చేసుకున్నట్లు తేలింది. అయితే ఒక పద్ధతి ప్రకారం మద్యం కుంభకోణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. కేవలం నగదు అమ్మకాలకు మాత్రమే ప్రోత్సహించారు. గూగుల్ పే, ఫోన్ పే వంటి డిజిటల్ లావాదేవీలు పైకి చూపి.. నగదు అమ్మకాల ద్వారా కుంభకోణానికి తెరలేపినట్లు సిట్ విచారణలో స్పష్టమైంది.మరోవైపు మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు కీలక నేత అయితే.. అంతిమంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకిలబ్ధి చేకూర్చాలని భావించినట్లు సీట్ చెబుతోంది. మద్యం కుంభకోణం ద్వారా సంపాదించిన సొమ్మును 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు పంచాలని ప్రయత్నించినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో 40 మంది నిందితులు ఉండగా.. ఇప్పటివరకు అరెస్టయిన 12 మంది మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. వీరే ఈ మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించారు. మద్యం ద్వారా వచ్చిన ఆదాయంతో ఇతర వ్యాపారాలు చేశారు. అదే సొమ్మును హవాలా రూపంలో విదేశాలకు తరలించి మైనింగ్ వ్యాపారాన్ని చేపట్టారు. ఇలా దోచేసిన సొమ్మును 175 నియోజకవర్గాలకు పంపించి మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు వ్యూహరచన చేశారు. అయితే వీరు ఒకటి తలిస్తే దైవము ఒకటి తలచినట్టు.. ప్రజా తీర్పు తారుమారు కావడంతో.. ఏపీలో అధికారం మార్పిడి కావడంతో అడ్డంగా బుక్ అయినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే అంతిమ లబ్ధిదారుడు ఎవరు? ఆ సొమ్ముతో ఏం చేయదలుచుకున్నారో ఏపీ ప్రజలకు స్పష్టంగా తెలిసింది. ఈ విషయంలో మాత్రం ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణకు హాట్సాఫ్ చెప్పాల్సిందే.

## పార్టీ అన్నాక
# విభేదాలు సర్వసాధారణం

**- అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి**

**- ఈటెల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,జూలై23( వెలుతురు):**



పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉన్నాయని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ-ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయిరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని ఎంపీ అరవింద్ కోరారు. ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

# శ్రీశైలానికి పెరిగిన వరద ఉధృతి

**- కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి**



**శ్రీశైలం, జూలై23 ( వెలుతురు):**
ఎగువ ప్రాంతాల నుంచి చేరుతున్న వరద నీటి కారణంగా శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్‌లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్ వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. ఎడమ గట్టు-, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు- నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళుతున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 215.80 టీ-ఎంసీలు కాగా, ప్రస్తుతం 208.72 టీ-ఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతోపాటు- ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

**- పరిష్కారం వెదకాలని ప్రభుత్వానికి ఆదేశం**

**న్యూఢిల్లీ,జూలై23( వెలుతురు):**
తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది.

గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ-షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

# శ్రీశైలంలో
# వైభంగా ఆరుద్రోత్సవం



**శ్రీశైలం,జూలై23( వెలుతురు):**
శ్రీశైలంలో బుధవారం ఆరుద్రోత్సవాన్ని వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. వేకువజామున శ్రీమల్లికార్జున స్వామికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 గంటలకు స్వర్ణ రథంపై కొలువైన స్వామిఅమ్మ వార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేసి అర్చకులు మంగళహారతులు సమర్పించారు. భక్తుల శివ నామస్మరణలు, కళాకారుల నృత్య సందడి నడుమ ఆలయ మాడ వీధుల్లో స్వామిఅమ్మ వార్లకు స్వర్ణ రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీలర్ల ఖాళీల భర్తీకి డిమాండ్



**కామారెడ్డి,జూలై23( వెలుతురు):**
పలుచోట్ల రేషన్ షాపులకు డీలర్లు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు సన్నబియ్యం సరఫరాతో రేషన్ షాపులకు ప్రజలు వస్తున్నారు. ప్రస్తుతం బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. డీలర్ కూడా బయోమెట్రిక్ పెట్టాలి. ఎవరి పేరిట షాపు ఉందో వారు బయోమెట్రిక్ చేస్తేనే ఆన్‌లైన్ ఓపెన్‌అవుతుంది. ఇన్‌చార్జి ఉన్న గ్రామాలతో పాటు, రెగ్యులర్‌గా ఉన్న గ్రామాల్లో ఒకే వ్యక్తి బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా బియ్యం పంపిణీకి ఆలస్యం అవుతోంది. ఇన్‌చార్జి ఉన్న షాపుల్లో 2, 3 రోజుల్లో బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ రోజుల్లో ఎవరైనా లబ్దిదారులు లేకపోతే రేషన్‌తీసుకునే విలులేదు. స్థానికంగా డీలర్ ఉంటే ఉదయం, సాయంత్రం లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇటీవల పలు గ్రామాల ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రంగంలోకి దిగి ఖాళీల భర్తీకి పూనుకున్నారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి ఈ సమస్య ఉండగా..లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీలర్లతోనే నెట్టుకొస్తుండగా..వెంటనే భర్తీ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం 489 మంది డీలర్లు ఉన్నారు. గతంలో నియమాకమయిన డీలర్ చనిపోవటం, కొందరు వివిధ కారణాలతో వదిలేయటం, అక్రమాలకు పాల్పడిన దృష్ట్యా కొందరిని గతంలో తొలగించటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. స్థానికులు పలుమార్లు డీలర్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు.

# ఎఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

- **దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం**
- **త్వరలోనే యాప్ రూపొందిస్తాం**
- **అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి**
- **ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు**
- **సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష**


**విజయవాడ, జూలై23 ( వెలుతురు):**



ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటు-న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు-, సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోం దని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించ నున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించను న్నట్లు- తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు- భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు- మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు- మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు- శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు- మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు- మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూ ఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు.

## నైట్ పార్క్ చేసిన
# బస్సు దగ్ధం

**- నిప్పు పెట్టిన దుండగులు**



**మిర్యాలగూడ,జూలై23( వెలుతురు):**
పార్కింగ్‌లో ఉన్న నైట్‌హాల్ట్ ఆర్టీసీ బస్సుకు కొందరు దుండగులు నిప్పుపెట్టారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అర్ధరాత్రి చోటు- చేసుకుంది. మిర్యాలగూడ డిపోనకు చెందిన బస్సును రోజు మాదిరిగానే గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో పార్కింగ్ చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు బస్సు వెనుకవైపు నిప్పంటించడంతో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్, కండక్టర్.. పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారమందించడంతో మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనలో బస్సు వెనుక భాగం టైర్లతో సహా పూర్తిగా దగ్ధమైంది. నిప్పుపెట్టిన ఆకతాయిల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఎవరు ఈ పనిచేశారన్నది పోలీసులు ఆరా తీస్తున్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com